నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శనివారం సెప్టెంబర్ 14, 2024

ఏచూరి మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-పర్వతగిరి

సీతారాం ఏచూరి మృతి ఆ పార్టీకి తీరని లోటని మండల ప్రధాన కార్యదర్శి మాదాసి యాకూబ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జిల్లా ధర్మయ్య,అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల నాయకులు జిల్లా రమేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు బొంపల్లి రుక్మిణి, యుటీఎఫ్ జిల్లా నాయకులు బైరి తిరుపతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బానోతు మోహన్, బానోత్ కాసున, యాకయ్య పాల్గొన్నారు.



నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకున్ని కోల్పోయాం

- సీపీఐ(ఎం)కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

నిబద్ధత కలిగిన గొప్ప ఉద్యమ నాయకున్ని కోల్పోయామని సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి ఎండి బషీర్ అన్నారు. శుక్రవారం కాశిబుగ్గ జంక్షన్‌లో ఏచూరి సీతారాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా నాయకుడు వలపుదాసు దుర్గయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యారా ప్రశాంత్, సిఐటియు జిల్లా నాయకులు దామెర రమేష్ సిపిఎం నాయకులు అద్దూరి బ్రహ్మం, ఆరేళ్ల ప్రభాకర్ సిలివేరు పరంజ్యోతి తోట నరసింగరావు, ప్రశాంత్ పాల్గొన్నారు.



సీతారాం ఏచూరి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నల్లబెల్లి

సీపీఐ(ఎం) అగ్రనేత సీతారాం ఏచూరి మృతి పట్ల ఆ పార్టీ మండల కార్యదర్శి కడియాల మనోహర్ సతాపం ప్రకటించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నినాదాలు చేసి రెండు నిమిషాల మౌనం పాటించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియాల వీరాచారి, రైతు సంఘం జిల్లా సభ్యులు గాదె మోహన్‌రెడ్డి, బొడిగె సమ్మయ్య, ఈర్ల రవి, జి లింగయ్య, నారాయణస్వామి, కడియాల క్రాంతి కుమార్, కల్ నాయక్, ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య, రాములు, నల్లబెల్లి హమాలి యూనియన్ నాయకులు కత్తి సమ్మయ్య కోటి, నాగరాజు, సంజీవ, కేదారి, సుజాత, పైడి తదితరులు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-మంగపేట

కార్మిక కర్షక తాడిత పీడిత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి అహర్నిశం కషి చేసిన సీతారాం ఏచురి ఆశయాలను కొనసాగిస్తామని సిపి(ఐ)ఎం మండల కార్యదర్శి జాగటి చిన్న జిల్లా నాయకులు ఎంపీ ముత్యాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏచూరి సంస్మరణ సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఏ చూరి సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జాగటి చిన్నా ఎల్పీ ముత్యాలులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపి(ఐ)ఎం మండల నాయకులు, ఆటో యూనియన్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సమ్మక్క

నవతెలంగాణ-తాద్వాయి

సీతారాం ఏచూరి మతి దేశ రాజకీయాలకు తీరనిలోటు అని సిఐటియు ములుగు జిల్లా సహాయ కార్యదర్శి కురేందుల సమ్మక్క అన్నారు. శుక్రవారం ఆయనకు సంతాప సభ నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీతారాం ఏచూరి పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని సమ్మక్క అన్నారు. ఆయన ఆశయాల కొరకు పని చేద్దాం అని నినాదాలు చేశారు.సీతారాం ఏచూరి మతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు చిట్టినేని శ్రీనివాస్ అంగన్వాడి జిల్లా సెక్టార్ నాయకులు అంగన్వాడి టీచర్లు నిర్మల శ్రీకళ సరిత వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



జీవంజీ దీప్తికి ప్రధాని మోదీ అభినందనలు

నవతెలంగాణ-పర్వతగిరి

పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన జీవంజీదీప్తి దేశ ప్రధాని నరేంద్రమోడీని నేడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పారా లింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన దీప్తిని మోదీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు.



100క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బియ్యం స్వాధీనం, ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ-నెక్కొండ

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి తరలించేందుకు నిల్వ ఉంచిన 100 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు నెక్కొండ సీఐ చంద్రమోహన్ శుక్రవారం తెలిపారు. నెక్కొండ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మోహన్, సిబ్బందిపై అధికారుల ఉత్తర్వుల మేరకు అప్పల్రావపేట గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు వెళ్లి పరిశీలించగా రేషన్ బియ్యం నిల్వలను గుర్తించినట్లు చెప్పారు. అప్పల్ రావు పేటకు చెందిన గోనే ఆనందం ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేస్తున్నా పిడిఎస్ బియ్యాన్ని చుట్టుపక్క గ్రామాల రేషన్ కార్డుదారుల వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసుకొని ఎక్కువ దరకు అమ్ముకునేందుకు అక్రమంగా నిల్వ చేసినట్టు తెలిపారు. ఈ బియ్యాన్ని ఆనందం గ్రామ శివారులో తన వ్యవసాయ భూమిలోని రేకుల షెడ్డులో డంపింగ్ చేయగా హెడ్ కానిస్టేబుల్ మోహన్, సిబ్బంది వెళ్లి గోనె ఆనంద్ అదుపులోకి తీసుకొని బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. 200 బస్తాలలోని బియ్యం సుమారుగా 100కింటాళ్లు ఉంటుందని, స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ రెండు లక్షల అరవై వేల రూపాయల ఉంటుందన్నారు. ఆనంద్‌పై కేసు నమోదు చేసి బియ్యాన్ని నర్సంపేట సివిల్ సప్లై ఆఫీస్ తరలించినట్లు చెప్పారు.



సామాజిక తనిఖీ బృందాలకు సహకరించాలి

ఎంపీడీఓ శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను పరిశీలన చేయడానికి వచ్చే సామాజిక బృందాలకు సహకరించాలి అని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 16వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని 33గ్రామ పంచాయతీలలో 2023ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31వరకు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు అన్నింటినీ తనిఖీ చేస్తారని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, సాయి జ్ఞానేందర్ , ఎసార్పి చెన్నకేశవులు , ఏపీఓ సుశీల్ కుమార్, ఈసి రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, డిఆర్‌పైలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్

గణేష్ నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేలతో కలిసి వరంగల్ నగరంలోని నిమజ్జన ప్రాంతాలైన చిన్న వడ్డేపల్లి చెరువు, కట్టమల్లన్న చెరువు, ఉర్సు చెరువు, కోట చెరువు, బెస్తం చెరువు ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కావేటి కవిత, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి సలిమా, ఆర్డీఓ కష్ణవేణి, ఉప కమిషనర్ కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రూ.2 కోట్ల మిషన్ నిరుపయోగం

పని చేయని ఫ్లోటింగ్ మిషన్
గుర్రపు డెక్క ఏరివేతలో నిర్లక్ష్యం
కాలుష్యపు కోరల్లో నగరంలోని చెరువులు
రూ.20లక్షలు కమిషన్..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నగరంలోని పలు చెరువుల్లో విస్తరిస్తున్న గుర్రపు డెక్కను తొలగించడానికి ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టివ్ మిషన్‌ను కొనుగోలు చేసినా, మరమ్మతులతో అది పనిచేయడం లేదు. దీంతో నగరంలోని భద్రకాళి, వడ్డేపల్లి, చిన్నవడ్డేపల్లి, రంగసముద్రం, కోట చెరువు, బంధం చెరువుల్లో గుర్రపు డెక్క పూర్తిస్థాయిలో విస్తరించి ఇబ్బందికరంగా పరిణమించింది. నగరంలోని అన్ని చెరువుల్లో గుర్రపు డెక్క పూర్తిస్థాయిలో విస్తరించి కాలుష్యానికి ఆలవాలంగా మారాయి.



రూ.2 కోట్ల మిషన్ నిరుపయోగం..

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నగరంలోని చెరువుల్లో విస్తరిస్తున్న గుర్రపు డెక్కను తొలగించడానికి ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టివ్ మిషన్‌ను రెండేళ్ల క్రితం కొనుగోలు చేశారు. ఈ మిషన్‌ను కొనుగోలు చేసినా వెంటనే మరమ్మతులకు రావడంతో నేటికీ నిరుపయోగంగానే వుండిపోయింది. కేవలం రెండు నెలలు మాత్రమే పనిచేసిన ఈ మిషన్ భద్రకాళి చెరువులో తేలియాడుతూ కనిపిస్తుంది.

మరమ్మతుల్లో తీవ్ర జాప్యం

ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టివ్ మిషన్‌ను మరమ్మతులు చేయడంలో మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కోట్లాది రూపాయలను వెచ్చించి కొనుగోలు చేసిన యంత్రాలు మున్సిపల్ ప్రధాన కార్యాలయంలో, హన్మకొండ బాలసముద్రంలోని మున్సిపల్ డంపింగ్ యార్డులోనూ యంత్రాలను పక్కనపడేశారు. జెసిబిలు, దోజర్ వంటి భారీ యంత్రాలు సైతం మరమ్మతులకు నోచుకోకపోవడంతో నగరంలో పారిశుధ్య పనులు పూర్తిస్థాయిలో చేయలేకపోతున్నారు.



కాసుల కక్కుర్తి..

యంత్రాల కొనుగోలులో బల్దియా అధికారులు డబ్బులకు కక్కుర్తి పడి ఎక్కువ రేట్‌ను కోట్ చేసి కొనుగోలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. చెరువుల్లో గుర్రపు డెక్కను, చెత్తాచెదారాన్ని తొలగించడానికి కొనుగోలు చేసిన ఫ్లోటింగ్ ట్రాష్ కలెక్టివ్ మిషన్ విషయంలోనూ భారీ అవినీతి చోటు చేసుకుందని తెలుస్తుంది. రూ.2కోట్లతో కొనుగోలు చేసిన ఈ యంత్రం విషయంలో మున్సిపల్ అధికారులు రూ.20లక్షల కమిషన్‌లు పుచ్చుకున్నట్లు ప్రచారం జరిగింది. ఇంత చేసినా ఆ యంత్రం పని చేయకపోవడం గమనార్హం. యంత్రాల నిర్వహణలో మున్సిపల్ ఉన్నతాధికారుల వైఫల్యం వుంది. జెసిబిలు, డోజర్‌లు, ట్రాక్టర్లు తదితర వాహనాలు ఏవి పాడైపోయినా వాటిని మరమ్మతులు చేయకుండా వదిలేస్తున్నారు. దీంతో నగరంలో పారిశుధ్యం పనులు సవ్యంగా జరగడం లేదు. ఈ విషయంలో ఉన్నతాధికారులు దృష్టి సారించి మూలకుపడ్డ వాహనాలను మరమ్మతులు చేయించి వినియోగించాలని నగరవాసులు కోరుతున్నారు. ఇదే క్రమంలో ఫ్లోటింగ్ మిషన్‌ను సైతం మరమ్మతులు చేయించి చెరువుల్లోని గుర్రపు డెక్కను, చెత్తాచెదారాన్ని తొలగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు.

రికార్డుల్లోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు

తనిఖీల్లో అవాక్కయిన డీఈవో

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడం, ఉపా ధ్యాయులు రాక పాఠశాలలకు తాళాలు వేసి ఉండటంతో డీఈఓ విస్మయానికి గురయ్యారు. అజ్మీరమంగ్య తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించగా ఆ పాఠశాలలో విద్యార్థులు లేకుండా పాఠశాల మూతపడ్డంతో ఉపాధ్యాయుడు ఎ.ప్రవీణ్‌కుమార్ పదిహేను రోజులుగా రావడంలేదని తెలిసింది. ఈ విషయమై డీఈవో గ్రామస్తులను విచారించగా సంబంధిత ఉపాధ్యాయుడు పాఠశాలకు సరిగా రావడంలేదని,దీంతో విద్యార్థులను ప్రైవేటు పాఠశాలకు పంపిస్తున్నామని విద్యార్థుల తల్లి దండ్రులు తెలిపారు. పాఠశాల వెలుపల ఉన్న చెత్తా, చెదారం, దుమ్ము ధూళిని పరిశీలించి పాఠశాల తలుపులు తెరిచి చూశారు. గొట్లకొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించగా అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయురాలు డి సంధ్యారాణి పాఠశాలకు గైర్హాజరయింది. అక్కడ కూడా ఉపాధ్యాయురాలు గత పది రోజులుగా పాఠశాలకు రావడం లేదని ఆరోపణలు ఉండగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. దీంతో ఉపాధ్యాయురాలు మూడ్రోజులకోసారి వస్తుందని డీఈవోకు తెలిపారు. పాఠశాల తాళం చెవి మధ్యాన్న భోజనం వండే వారి నుండి తీసుకొని తెరిచి చూడగా పిల్లల అడ్మిషన్ రిజిస్టర్ బయట పడేసి ఉండడంతో డిఇఓ అవాక్కయ్యారు.. విద్యార్థుల వివరాలతో కూడిన అతి ముఖ్యమైన రిజిస్టర్ దాన్ని భద్ర పరచాలన్న శ్రద్ధ కూడా లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మామిడితోట తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ మూతపడిన పాఠవాలలో ఈ విద్యాసంవత్సరం నుంచి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడు దేవీలాల్ తగు జాగ్రత్తలు తీసుకుంటూ పాఠశాల ఉన్నతికి పాటుపడుతున్నదని గమనించినట్లు డిఈఓ గుర్తించారు. ఆ పాఠశాలో విద్యార్థుల సంఖ్యను పెంచుకునేందుకు సూచనలు చేశారు. రెడ్లవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేయగా అక్కడ పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులు కే. శ్రీధర్ గత పాఠశాలలో వాడుకున్న సెలవులు తక్కువగా నమోదు చేయించుకొని ఇక్కడ ఎక్కువ సెలవులు తీసుకున్నట్లు ఎల్పిసిలో డీఈవో గుర్తించారు. మధ్యాన్న భోజన కార్మికులు మెనూ సరిగా పాటించడం లేదని, సంబధిత ఏజెన్సీ వారిని మందలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం ఎక్కువ మంది 10 జిపిఎ తెచ్చుకోవాలని సూచించారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగించుకోవాలన్నారు. మండల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించి పై పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన రిపోర్ట్సను పరిశీలించారు. అజ్మీర మంగ్య తండ , గొట్లకొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థులు పాఠశాలకు రాకున్నా నెలవారిగా అందరు పిల్లలు హాజరైనట్లుగా నెలల వారిగా బిల్లులు సమ ర్పించినట్లు గుర్తించారు. అధికారులను తప్పు దోవ పట్టించి, మధ్యాహ్న భోజన సరుకులను దుర్వినియోగం చేస్తున్నారని ధ్రువీకరించారు. అజ్మీర మంగ్య తండ ఉపాధ్యాయుడు ఎ. ప్రవీణ్ కుమార్, గొట్లకొండ ఉపాధ్యాయురాలు డి. సంధ్యారాణి గార్లపై శాఖా పరమైన చర్యలకు సిఫారసు చేసినట్టు చెప్పారు.



దేశం ప్రజా పోరాట యోధుడిని కోల్పోయింది

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

సీతారాం ఏచూరి భారత రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందారని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ఆయన చిత్రపటానికి మంత్రి సీతక్క పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాలుగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతూ భారత కమ్యునిస్టు రాజకీయాలపై చెరగని ముద్ర వేసుకున్న ప్రజా ఉద్యమకారుడు సీతారాం ఏచూరి అని, ఇలాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం బాధకరమన్నారు. విలువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారాం ఏచూరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మంత్రి సీతక్క ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.



నింగి కెగిసిన యోధుడికి ఘన నివాళి

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం గుడిసెల కేంద్రం వద్ద సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మతం అంతరాలు లేని సమాజం కోసం, సమసమాజ స్థాపన కోసం, బడుగు బలహీన వర్గాల, శ్రామిక కార్మిక వర్గాల అభ్యున్నతి కోసం పరితపించి ఆయన జీవితాన్ని కమ్యూనిస్టు పార్టీకి అంకితం చేసిన వ్యక్తి సీతారం ఏచూరి అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావూద్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి, మండల నాయకులు దామోదర్, దేవయ్య ముత్తయ్య, ప్రవీణ్, కృష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరి మృతి పట్ల 'పొదెం వీరయ్య' సంతాపం

నవతెలంగాణ-ములుగు

కమ్యూనిస్టు పార్టీ దేశ నేత సీతారాం ఏచూరి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర అటవీ అభివద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య శుక్రవారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి తనదైన శైలిలో పాత్ర పోషించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేసిన ఘనత సీతారాంకే దక్కిందన్నారు. దేశ రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర పోషించాలని గుర్తు చేశారు. సీతారాం ఏచూరి లేని లోటు తీరనిది అని పొదెం వీరయ్య వ్యాఖ్యానించారు.



వరంగల్‌లో పారిశ్రామిక అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి

వరంగల్ ఎంపీ కడియం కావ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ నగరాన్ని పరిశ్రమికంగా అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం వరంగల్ నిట్‌లో నిర్వహించిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఇంటరాక్టివ్ (సీఐఐ) కార్యక్రమానికి వరంగల్ ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధే ధ్యేయమని, రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత రెండో అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రణాళికలున్నాయని అన్నారు. ప్రత్యేక శ్రద్ధతో నగరాభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అన్ని వనరులు సమృద్ధిగా ఉన్న వరంగల్ జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా సంస్కరణలు, ఆరోగ్య సంరక్షణ మెరుగుదలలు వంటి కీలకమైన రంగాలపై దృష్టి కేంద్రీకరించినట్లు పేర్కొన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా వరంగల్ అభివృద్ధి చెదుతుందని, ఇటీవల స్మార్ట్ సిటీలో గడువును సైతం ప్రత్యేక శ్రద్ధతో పొడిగించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించి వరంగల్‌కు అన్యాయం చేసిందన్నారు. వరంగల్‌లో ఇటీవల రైల్వే ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచడంతో పాటు, కొత్త రైలు మార్గాలు, స్టేషన్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న వరంగల్ జిల్లాలో విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించే విధంగా పరిశ్రమలు నెలకొల్పితే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రం నుండి అధిక నిధులు తీసుకువచ్చి వరంగల్ ఎంఐటిని టెక్నీకల్, రీసెర్చ్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. చారిత్రక నగరంగా ఖ్యాతి గడించిన వరంగల్ ఐటీ హబ్‌గా మారుతోందన్నారు. తెలంగాణలో పర్యాటకాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో చారిత్రక, వారసత్వ సంపద, పర్యాటక ప్రదేశాలను అభివద్ధి పరిస్తే జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అందుకు కృషి చేస్తానని ఎంపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐఐ తెలంగాణ డైరెక్టర్ షేక్ సముద్దిన్, సిఐఐ తెలంగాణ చైర్మన్ సాయి డి ప్రసాద్, ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాధర్ సుబుద్ధి పాల్గొన్నారు.



భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక హిందీ భాష

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం

నవతెలంగాణ-ములుగు

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రత్యేక హిందీ భాష అని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం పేర్కొన్నారు. సెప్టెంబర్ 14వ తేదీన జాతీయ హిందీ దివాస్‌ను పురస్కరించుకొని కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ జాతీయ భాషగా హిందీకి దేశంలో ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. భారత రాజ్యాంగ పరిషత్ సెప్టెంబర్ 14, 1949న హిందీని అధికార భాషగా గుర్తించిన సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ హిందీ దివాస్ ను ప్రతి సంవత్సరము నిర్వహిస్తున్నారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద భాషగా హిందీ గుర్తించబడిందని, అత్యంత వేగంగా విస్తరిస్తున్న భాష కూడా హిందీ అని యునెస్కో ప్రకటించింది. హిందీ భాషను అభ్యసించిన వారు ఉన్నత స్థానంలో ఉన్నారని పేర్కొన్నారు.కళాశాల హిందీ విభాగపతి డాక్టర్ పి. నాగమణి నేతత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందీ ద్వారా విభిన్న రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. హిందీ ద్వారా జాతీయస్థాయిలో ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి. అందువలన ప్రతి ఒక్కరు హిందీ నేర్చుకోవడం, చదువుకోవడం అనేది అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధాన చేయడమైనదన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. బాలయ్య మాట్లాడుతూ త్రిభాషా సూత్రంలో అంతర్భాగంగా హిందీ తప్పనిసరి అని తెలిపారు. కళాశాల స్టాఫ్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జె సోమన్న మాట్లాడుతూ హిందీ మన జాతీయ భాషని తెలిపారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ భాస్కర్ మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తరాదివారు ముందుండడానికి వారికి హిందీపై ఉన్న పట్టు కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు యువ రష్మీ, రాబియా, బీబీ, కరిష్మా, అబ్దుల్ కరీం, తదితరులు కళాశాల అర్థశాస్త్ర ఉపన్యాసకురాలు డి. రాధిక వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే సరిత, బి. శిరీష, డి రాధిక, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి.విజిత, డాక్టర్ జయశంకర్, డాక్టర్ బి. జగదీష్, ఆర్ తేజో లత, టి, అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆల్ ఇండియా సబ్ జూనియర్‌కు చేతన్‌శౌర్య ఎంపిక

నవతెలంగాణ-వరంగల్

ఈ నెల 14 నుండి 19వ తారీకు వరకు వెస్ట్ బెంగాల్‌లోని కోల్కతాలో జరుగుతున్న ఆల్ ఇండియా సబ్ జూనియర్ 13ఏండ్ల లోపు బాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని స్పోర్ట్స్ డైరెక్టర్ శంకర్‌లింగం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా బల్దియా ఇండోర్ స్టేడియం బాడ్మింటన్ ప్లేయర్ సామల చేతన్ శౌర్య ఈ టోర్నమెంట్ మెయిన్ డ్రాకి ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతన్ శౌర్య ఆల్ ఇండియాలో డబుల్స్‌లో మూడో ర్యాంక్, సింగిల్స్‌లో నాలుగవ ర్యాంక్‌లో ఉన్నడని తెలిపారు. క్రీడాకారున్ని డబ్ల్యూడి బిఏ సెక్రటరీ పింగిలి రమేష్ రెడ్డి,బల్దియా స్పోర్ట్స్ డైరెక్టర్ శంకర్‌లింగం, బాడ్మింటన్ కోచ్ శ్రీధర్, పాఠశాల ప్రిన్సిపాల్ గూడెపు రమేష్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ 2
హనుమకొండ
శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా : దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పై దాడి, మాజీ మంత్రులు అరెస్టులు, నిర్బంధాలు, వారి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న క్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా అని పోలీసులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలోకి వచ్చేవారి వివరాలు ఎందుకు తీసుకుంటున్నారని, పార్టీ కార్యాలయం గేట్లను ఎందుకు మూసివేస్తున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. తమని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్ది సేపు పోలీసులకు, పార్టీ శ్రేణులకు వాగ్వాదం జరిగింది.

రాయపర్తి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని రాయపర్తి పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ లలితదేవి. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో అందుతున్న సేవలను పరిశీలించి, మందుల స్టాక్ ని, ల్యాబ్ ను, రికార్డ్‌లను పరిశీలించారు. సిబ్బంది తమ పని తీరును మెరుగు పరచుకోవాలని అన్నారు. వర్షాకాలంకారణంగా గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధులతో, జ్వరాలతో భాద పడుతున్నారని కావున అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు పెట్టాలని సిబ్బందిని అదేశించారు. ప్రజలకు అందుబాటులో వుంటూ ఇంటింటికి వెళ్లిచికిత్స అందించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లకు క్రమం తప్పకుండా టీకాలు, వ్యాక్సిన్స్ వేయాలన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని లేనియెడల చర్యలు తప్పు అని హెచ్చరించారు. సూపర్వైజర్ క్యాడర్ సిబ్బంది గ్రామాలు విజిట్ చేస్తూ ఏఎన్ఎంలను, హెల్త్ అసిస్టెంట్ లకు తగు సూచనలు ఇస్తూ ఎప్పటికి కప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తీవ్రమైన వ్యాధులతో భాద పడుతున్నవారిని పరకాల సివిల్ హాస్పిటల్ కు లేదా ఎంజిఎం కు పంపించాలని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలసి పనిచేసి గ్రామాలను స్వచ్ఛ ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిదాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికి వైద్యధికారిని డాక్టర్ స్వాతి, అలాగే వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి

- పరకాల ఆర్డీవో నారాయణ

నవతెలంగాణ-శాయంపేట



ఈనెల 16న నిర్వహించే గణేష్ నిమజ్జనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పరకాల ఆర్డీవో నారాయణ అధికారులకు సూచించారు. మండలంలోని పత్తిపాక - ప్రగతిసింగారం గ్రామాల మధ్య చలివాగు బ్రిడ్జిపై నిమజ్జన ప్రదేశాన్ని శుక్రవారం ఆర్డిఓ అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. అనంతరం శాయంపేట దేవుని చెరువు నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్, ఎమ్మార్ఐ శరత్ కుమార్, ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేవూరి చొరవతో బస్‌సర్వీస్ పునరుద్ధరణ

నవతెలంగాణ-ఆత్మకూరు



పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవతో మండలంలోని చౌళ్ళపల్లి గ్రామానికి వరంగల్ నుండి బస్సు సర్వీస్ పునరుద్ధరించడం జరిగింది. శుక్రవారం వరంగల్ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, స్థానిక తహశీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఆర్టీసీ పీఆర్ ఓ రవీందర్ రెడ్డి లు జెండా ఊపి ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బస్సు సర్వీసు వరంగల్ నుండి కాశి బుగ్గ, గ్రీన్ మార్కెట్, మొగిలిచర్ల, అక్కంపేట, అగ్రంపహాడ్ వయా చౌళ్ళపల్లి మీదుగా కామారం, ఆత్మకూరు మండల కేంద్రం వరకు బస్సు సర్వీసు నడుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చౌళ్ళపల్లి మాజీ సర్పంచ్ కంచే రవికుమార్ మాట్లాడుతూ తమ గ్రామానికి వరంగల్ నుండి బస్ సర్వీస్ పునరుద్ధరించి నందుకు స్థానిక ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరఫున కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక-రాజు, ఆత్మకూరు సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, చౌల్లపల్లి మాజీ సర్పంచ్ కంచె రవికుమార్, బొరిగం సాంబయ్య, పరికరాల వాసు, మోరే సాంబయ్య, మాదాసి ఏలియా, రాజు, రాజేశ్వరరావు, రవి, ఆర్టీసీ సిబ్బంది ఎన్వీ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'శ్యామల'లో అక్రమ నిర్మాణాల గుర్తింపు ప్రారంభం

'హైడ్రా'తరహాలో కూల్చివేతకు అధికారుల సన్నద్ధం

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని 55వ డివిజన్ భీమారం గ్రామంలోని శ్యామల చెరువులోని ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ కట్టడాల గుర్తింపు ప్రక్రియ మొదలైంది. కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌ల సహకారంతో అధికారులు అక్రమ కట్టడాల గుర్తింపు ప్రక్రియ చేపట్టారు. నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు చేసిన జాయింట్ సర్వేలో శుక్రవారం వరకు 20 శాశ్వత గృహాలు ఉన్నాయని వాటి వివరాలు మున్సిపల్ అధికారులకు అందించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వాటిని రెండు రోజుల్లో గుర్తించి మున్సిపల్ అధికారులకు పూర్తి నివేదిక అందిస్తామని రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి తొందరలోనే నోటీసులు ఇచ్చి కూల్చివేతలు ప్రారంభిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాజిల్, మండల్ సర్వేయర్ సుజాత, ఇరిగేషన్ ఎఇ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మృతుల పేర్లు జాబితా నుండి తొలగించాలి

నవతెలంగాణ-శాయంపేట

ఓటర్ల జాబితాలో మరణించిన ఓటర్ల పేర్లను, డబల్ ఓటర్లను గుర్తించి ఫారం-7 ద్వారా తొలగించాలని తహసిల్దార్ కల్వల సత్యనారాయణ బిఎల్ఓలను ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం బిఎల్ఓల సమావేశంలో ముఖ్యఅతిథిగా తహసిల్దార్ పాల్గొని మాట్లాడారు. ఇంటింటి సర్వే బి ఎల్ వోలు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సూపర్వైజర్లు ప్రతిరోజు పర్యవేక్షించి బిఎల్వోలు త్వరగా జాబితా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఇంటింటి సర్వేలో బిఎల్వోలు నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎంఆర్ఐ శరత్‌కుమార్, ఏఆర్ఐ రమేష్, సీనియర్ సహాయకులు అచ్చారావు, జూనియర్ సహాయకులు శైలజ, రాజు, రికార్డు అసిస్టెంట్ సత్యం, తులసి, మోహన్, బిఎల్ఓలు పాల్గొన్నారు.



ముత్య కిడ్నీ సెంటర్‌లో అరుదైన శస్త్ర చికిత్స

నవతెలంగాణ-దామెర



హనుమకొండలోని ముత్య కిడ్నీ సెంటర్లో అత్యాధునిక లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స వైద్యరంగంలో ఒక మైలురాయి నర్సంపేటకు చెందిన 53 ఏళ్ల మహిళకు ముత్య కిడ్నీసెంటర్‌లో అరుదైన కిడ్నీ శస్త్ర చికిత్స (లాప్రోస్కోపిక్ పార్షియల్ వేసెక్టమీ) విజయవంతమైంది. ఎడమ కిడ్నీలో క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళా రోగిని ఇతర ఆసుపత్రుల్లో మొత్తం కిడ్నీ తొలగించాలని డాక్టర్లు సూచించిన ముత్య కిడ్నీ సెంటర్లోని వైద్య నిపుణుల బృందం కేవలం కిడ్నీపై భాగంలోని కనితిని మాత్రమే తొలగించి కిడ్నీని రక్షించారు. ఈ శస్త్ర చికిత్సను డాక్టర్ బచ్చు చందుకృష్ణ, డాక్టర్ మన్నెం శ్రీనాథ్‌రెడ్డి, అనస్తీసియా నిపుణులు డాక్టర్ రుచిక బజాజ్ నిర్వహించారు. ఈ అత్యాధునిక లాపరోస్కోపిక్ శస్త్ర చికిత్స గతంలో హైదరాబాదులో అందుబాటులో ఉండగా హనుమకొండలో తొలిసారిగా విజయవంతంగా అమలు చేయబడినది. ఈ అత్యాధునిక శస్త్ర చికిత్స ముత్య కిడ్నీ సెంటర్లోని వైద్యబృందం నైపుణ్యం, సామర్థ్యాలను హైలెట్ చేస్తూ ఇలాంటి పరిస్థితుల్లో బాధపడే రోగులకు కొత్త ఆశలు అందిస్తోంది. హైదరాబాద్‌లోని ప్రముఖ లాప్రోస్కోపిక్ వైద్యులు ముత్య కిడ్నీ సెంటర్ వైద్య బృందాన్ని అభినందించారు.

దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి లేనిలోటు పూడ్చలేనిది



- ఏచూరి మృతికి సంతాప సూచికగా సీపీఐ(ఎం) కొవ్వొత్తుల ర్యాలీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాజ్యాంగానికి లౌకిక విలువలను ప్రజాస్వామ్యానికి ప్రమాదం భారత రాజకీయాల్లో సీతారాం ఏచూరి లేనిలోటు పూడ్చలేనిది శుక్రవారం హనుమకొండ చౌరస్తాలో ఏచూరికి సంతాప సూచికగా కొవ్వొత్తులర్యాలీ చౌరస్తా నుండి అశోక జంక్షన్ వరకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డిలు మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూత కమ్యూనిస్టు లోకానికి తీరనిలోటు అని చెప్పవచ్చు. వామపక్ష విద్యార్థి ఉద్యమ నేతగా మార్క్సిస్టు భావాలను అలవరచుకున్న ఆయన తుదిశ్వాస విడిచే వరకు ప్రజా పోరాటాల్లో నిమగ్నమయ్యారన్నారు. భారత విప్లవ రాజకీయాల్లో ఆయనోక స్థితప్రజ్ఞుడు, నిత్యం ప్రజాసమస్యలపై గళమెత్తే ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోట అని పేర్కొన్నారు. మరణించిన తర్వాత కూడా ఆయన దేహాన్ని వైద్యవిద్యార్థుల బోధన, పరిశోధనల కోసం దానం చేయాలని ముందే సీతారాం తీర్మాణం చేసుకున్నారన్నారు. 2005 సంవత్సరం నుండి 2012 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సీతారాంకు ఉత్తమ పార్లమెంటేరియన్ గా సేవలందించారు. రాజ్యసభలో ఆయన మాట్లాడుతుంటే సభ్యులఎందరు ఆయన ఉపన్యాసాన్ని ఆలకించేవారమని ఎంపీలు నేడు పత్రికల్లో పేర్కొన్న విషయాన్ని చక్రపాణి గుర్తుచేశారు. నేడు రాజ్యాగానికి, లౌకిక విలువలకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో భారత రాజకీయాలలో సీతారాం ఏచూరి లేనిలోటు పూడ్చలేనిదన్నారు. దోపిడీ రహిత సమాజం కోసం ఉద్యమించడమే ఆయనకు నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, జి.రాములు, డి.తిరుపతి, దీప, జిల్లా నాయకులు టీ.ఉప్పలయ్య, వంకుడోతు వీరన్న, మంద సంపత్, డి.భాను నాయక్, గాదె రమేష్, కిషోర్, జి.ప్రతాప్, కే.కుమారస్వామి, కారు ఉపేందర్, కుక్కముడి రవీందర్, ఎం. రమాదేవి, డి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : కాజీపేట ఫాతిమా నగర్ లో శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, ఓ.సాంబయ్య, జే.రమేష్, తొట్టె మల్లేశం మదర్ థెరిసా విగ్రహం వద్ద సీతారాం ఏచూరి సంతాప సభ కార్యక్రమం నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి సీతారాం ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని, బహుభాషా కోవిదుడని, వర్తమానరాజకీయ, సైద్ధాంతిక, సామాజిక ఆర్థిక కోణాలను ఎప్పటికప్పుడు తాజా విషయాలను దేశ ప్రజల ముందు ఉంచేవారన్నారు. దేశం ఎదుర్కొంటున్నటువంటి క్లిష్ట పరిస్థితుల్లో సీతారాం ఏచూరి లేనటువంటి లోటు విపరీతంగా ఉంటుందని అన్నారు. సీతారాం ఏచూరి అందించిన ఆశయ సిద్ధికోసం పునరంకితమై సిపిఎం కార్యకర్తలంతా పనిచేయాలని ఈ సందర్భంగా చుక్కయ్య కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల సిపిఎం కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

నయీంనగర్ : దేశ ప్రజలు ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరిని కోల్పోయారని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. హనుమకొండ అదాలాద్ సెంటర్‌లో అమరవీరులస్థూపం వద్ద సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంద సంపత్ మాట్లాడుతూ కేంద్ర కమిటీ సభ్యుడిగా, కేంద్ర కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా సుదీర్ఘ కాలం పనిచేసి చివరి వరకు నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి ఉండి పాలకవర్గాల వైఫల్యం లను ఎప్పటికప్పుడు తనదైన శైలిలో ప్రజా ప్రతినిధిగా పార్లమెంటులో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రజల స్థితిగతులను పాలకవర్గాలకు కనువిప్పు అయ్యే విధంగా పార్లమెంటులో చర్చిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలపై ఆందోళన పోరాటాలని రూపకల్పన చేస్తూ, దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు వ్యాసాలు, పుస్తక రచనలు, రూపంలో సమాజ మార్పు కోసం ఎంతో కృషి చేసిన మహానుభావుడు అని ఆయన అన్నారు. ఆయన లేని లోటు ప్రభుత్వ కార్మిక వర్గ, సామాజిక తరగతుల ప్రజలకు దేశంలో ఉన్న విద్యావంతులు, మేధావులు, కవులు, కళాకారులకు ఎంతో నష్టమని తన ఆశయ సాధనకోసం అలాంటి నాయకుడి తయారు చేసుకున్నాప్పుడు మాత్రమే తనకు ఘనమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్‌జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, హర్షం రామ్ కి దాసరి నరేష్, రేణిగుంట్ల చందర్, శీలం శ్రీను, జ్యోష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : కామ్రేడ్ సీతారాం ఏచూరీ మరణం భారత దేశ రాజకీయాలకు, కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. మండల కేంద్రం లో తెలంగాణ విగ్రహం దగ్గర ఆయన చిత్ర పటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు, అమరవాది సారంగపాణి పూలమాల వేసి రెండు నిమిషాల పాటు మౌనం వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్యలి మాట్లాడుతూ రాజ్య సభ లో 12 సంవత్సరాల పాటు ఉండి ఉత్తమ పార్లమెంటేరియన్గా దేశానికి సేవలందించిన గొప్ప నాయకుడు ఏచూరీ అని లింగయ్య కొనియాడారు. ఏచూరి ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్త పార్టీ విస్తరణకు కషి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి, పార్టీ నాయకులు మడిగే నాగరాజు, గుండెకారి బాబురావు, రామకుమార్, కొంకాల కవిత, బొమ్మ కంటి యాకయ్య, గుండెకారి మహేందర్, వర్కాల్ గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

గొప్ప నాయకుడు ఏచూరి : దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి



సీపీఐ ఎం అఖిల జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆకస్మిక మరియు అకాల మరణం పట్ల సంతాపం తెలియజేస్తున్నాను. శ్రామికవర్గ పక్షాన ఆయన అలసిపోని పోరాటం చేశారు. మార్క్సిస్టు సూత్రాల పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధత, తిరుగులేని ఆశావాదం దేశవ్యాప్తంగా అసంఖ్యాక వ్యక్తులకు స్ఫూర్తినిచ్చాయి. తన ప్రఖ్యాత కెరీర్‌లో, కామ్రేడ్ ఏచూరి పార్టీ సిద్ధాంతాలు, వ్యూహాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు. అతని నాయకత్వం, మార్గదర్శకత్వం మరియు దార్శనికత గొప్పవి. మేము అతని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మరియు సహచరులకు మా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము. మెరుగైన ప్రపంచం కోసం కషి చేసేందుకు ఆయన వారసత్వం మనకు స్ఫూర్తినిస్తుంది.

నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



సర్కిల్ పరిధిలోని, ఎల్కతుర్తి, ముల్కనూర్, వంగర, పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న వినాయక మండ పాల ఆర్గనైజర్లకు, కార్యవర్గ సభ్యు లు వినాయక నిమజ్జ నం సంద ర్భంగా ఈ క్రింది సూచనలు పాటి స్తూ ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ తెలిపారు. చిన్నపిల్లలను ఎట్టి పరిస్థితుల్లో కూడా చెరువుల దగ్గరికి తీసుకొని వెళ్ళవద్దు, వినాయక నిమజ్జనం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వినాయక మండపాల ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. ఆయన వెంట ఎస్సై గోదారి రాజ్ కుమార్ ఉన్నారు.

ప్రజల ఐకమత్యానికి గణేష్ ఉత్సవాలు నిదర్శనం

అపార్ట్‌మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పర్యావరణ పరిరక్షణ కోసం భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పెట్టాలని అపార్ట్‌మెంట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెంటాల కేశవరెడ్డి అన్నారు. జిల్లా అపార్ట్‌మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఠాకూర్, హరిహర, సంస్కృత అపార్ట్మెంట్‌ల వాసుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలోపాల్గొని మట్టివినాయకులతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అపార్ట్‌మెంట్స్ వారికి జిల్లా అపార్ట్ మెంట్స్ ఆధ్వర్యంలో జ్ఞాపికతో అధ్యక్ష, కార్యదర్శులకు శాలువాతో సన్మానం చేశా రు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి మాటాడారు. ఈ కార్యక్రమంలో హరిహర అపార్ట్మెంట్ అధ్యక్షులు సిహెచ్ సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామిలను సన్మానించారు. ఈ సందర్భంగా కూచిపూడి నత్య కళాకారిని సముద్రాల నిద్యాన పాపకి సన్మాన తో పాటు జ్ఞపికను అందచేసిన వారిలో జిల్లా అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి నడుముల విజయకుమార్, అశోక్ రెడ్డి, గుండ్ల శ్రీనివాస్, రాజకుమార్, చిదర అంజనీ దేవి, అపార్ట్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి బార్ అసోసియేషన్ ఘన నివాళి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రముఖ కమ్యూనిష్టు, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, జేఎన్ యూ పూర్వ విద్యార్థి నేత కామ్రేడ్ సీతారాం ఏచూరికి వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్లో ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ పీడిత,తాడిత అణగారిన వర్గాల వైపు నిలబడి గొంతుకై ఎలుగెత్తిన వామపక్ష యోధుడు కామ్రేడ్ ఏచూరి అని కొనియాడారు.కార్మికుల కోసం, కర్షకుల కోసం నిరంతరం పోరాటాలు చేసిన యోధుడని, ఏచూరి మరణం వామపక్షాలకు తీరని లోటు అన్నారు. విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో అడుగుపెట్టిన దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా జాతీయ రాజకీయాలలో ఆయన క్రియాశీలంగా వ్యవహరించారని గుర్తు చేశారు. దేశ రాజకీయాలలో చరిత్ర సష్టించిన మహా నాయకుడు ఏచూరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాడే రమేష్ ,బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ నబి, న్యావదులు గంజి గణేష్, కొత్త పెళ్లి చిరంజీవి, డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ ,షేక్ రఫీ ,సిరిమల్ల అరుణ తో పాటు రాజు విక్రం తదితరులు పాల్గొన్నారు.

అక్షయ ధరణి చిట్ ఫండ్ డైరెక్టర్ రంజన్ రెడ్డి అరెస్ట్

నవతెలంగాణ-నయీంనగర్



చిట్టి డబ్బులను డిపాజిట్లుగా మార్చుకొని డిపాజిట్ దారులకు చెల్లించకుండా మోసం చేసిన అక్షయ ధరణి చిట్ ఫండ్ డైరెక్టర్ రంజన్ రెడ్డినిఅరెస్టు చేసినట్లు ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. సుబేదారి పోలీస్ స్టేషన్లో ఏర్పా టుచేసిన విలేకరుల సమావేశంలో ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పచ్చిక రంజన్‌రెడ్డి అనే వ్యక్తి శ్రీ అక్షయ ధరణి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుకుని అందులో 25, 50మంది చొప్పున చిట్టిసభ్యులను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి, వారి వద్ద నుండి ఏజెంట్ల ద్వారా చిట్టి డబ్బులు వసూలు చేసి తన కంపె నీలో చిట్టి వేయండి ఒక సంవత్సరంలో ఇంట్రెస్ట్ తో సహా ఎక్కువ డబ్బులు ఇస్తా మని మాయ మాటలు చెప్పగా, ఆ మాటలను నమ్మి 2018 సంవత్సరంలో ఆ చిట్‌ఫండ్‌కి బక్కి దిగంబర రావు రూ.10 లక్షలు , రూ.15 లక్షలు అలాగే అతని భార్య బక్కి మంజుల పేరున రూ.25 లక్షలు చిట్టిగా వేసి నెలవారీగా డబ్బులు చెల్లించారు. దాంతో మొత్తం రూ.50 లక్షలకు రూ.20 లక్షలు ఇచ్చి మిగతా రూ. 30 లక్షలు మా చిట్‌ఫండ్‌లో డిపాజిట్ చేయండి మీకు 18శాతం వడ్డీతో ప్రతీ నెల వాయిదాల రూపంలో చెల్లిస్తానని లేనిపోని ఆశలు కల్పించి అతడు చెప్పిన మాయమాటలను నమ్మి బక్కి. దిగంబర రావు, అతని భార్య మంజుల పేరు మీద రూ.30లక్షలను డిపాజిట్ చేశాడు. ఇందుకు ఫిర్యాదుదారుకు మొత్తంగా రూ.32,92,500 ఇవ్వ వలసి ఉంది, కానీ అక్షయ ధరణి చిట్‌ఫండ్ యజమాని కేవలం రూ.16,70,625లు మాత్రమే చెల్లించడంతో బాధితుల నుండి ఫిర్యాదు అందగా సుబేదారి ఎస్సై శ్రీకాంత్ పచ్చిక నిరంజన్ రెడ్డి పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించామని అన్నారు.

గ్రామాల్లో ఓటరు జాబితా ప్రచురణ

నవతెలంగాణ-ఆత్మకూరు



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో, ఎంపీడీవో ఆఫీస్ నందు వార్డుల వారీగా డ్రాఫ్ట్ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు ఆక్షేపణలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. కావున ఆయా గ్రామాల ప్రజలు తమ తమ గ్రామ పంచాయతీలో ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని హౌజుబుజుర్గ్ గ్రామపంచాయతీలో వార్డుల వారిగా డ్రాఫ్ట్ ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగింది. స్థానిక గ్రామ ప్రజలు ఓటరు జాబితను ఈ సందర్భంగా పరిశీలించారు. కార్యక్రమంలో సయ్యద్ సర్దార్, సిపతి కూమార్, విలేఖరి వలి భాయ్, షేక్ చిన్న మౌలా, అంగన్వాడీ టిచర్ రమ, ఆశ వర్కర్ రేణుకా, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపద్మావతి విద్యార్థికి ప్రథమ బహుమతి

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ



తాళ్ల పద్మవతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థి ఎన్సిసి క్యాడెట్ జాతీయ స్థాయి 1వ బహుమతిని గెలుచుకున్నారు. తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సోమిడి, కాజీపేట విద్యార్థి మహమ్మద్ అఫ్రోజ్ మ్యాప్ రీడింగ్ ఈవెంట్‌లో 1వ స్థానం (గోల్డ్ మెడల్) కైవసం చేసుకున్నారు. ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్ 2024 న్యూ ఢిల్లీలోని డిజిఎన్‌సిసి పరేడ్ గ్రౌండ్‌లో జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ తరఫున ఆయన పాల్గొన్నారు. ఈ శిబిరం ఈనెల 2 నుండి 12 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ తాళ్లమల్లేశం కళాశాలకు చెందిన ఎన్‌సిసి 1(టి) బెటాలియన్ మొత్తం బృందాన్ని ముఖ్యంగా ఎండీ.అఫ్రోజ్ అద్భుతమైన కృషిని అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు అభినందించారు. డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల మల్లేశం- చైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వేలు, డాక్టర్ విజయలక్ష్మి, మహేందర్ రెడ్డి, భాగ్య లక్ష్మి విద్యార్థులు కాలేజ్ సిబ్బంది ఎండి అఫ్రోజ్ నీ అతని తల్లిదండ్రులు మొత్తం టి పి సి ఈ బందాన్ని అభినందించారు.

అంగన్‌వాడీ పిల్లలకు అన్నప్రాసన

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, తల్లులు, పిల్లలు, పాలు, ఆకుకూరలు, పండ్లు, పోషక ఆహారాలు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని, తల్లులు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మజ, శ్రీలత, వివో లు రమ్య బాయి, తాళ్ల రాజేశ్వరి తదతరులు పాల్గొన్నారు.

ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సీపీఐ(ఎం) పార్టీ ఆలిండియా ప్రధాన కార్య దర్శిగా పనిచేస్తున్న కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పార్టీ కి తీరని లోటని సీపీ ఐ(ఎం) పార్టీ జయశంకర్ భూ పాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు, శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ పీడిత ప్రజల పెన్నిధి, కార్మిక, కర్షక, విద్యార్థి యువజన, మహిళా, రైతు, కూలి సమస్యలపై స్పష్టమైనటువంటి అవగాహనతో పని చేసినటువంటి నాయకుడు కామ్రేడ్ సీతారామయ్య ఏచూరి అని, కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలకు తీరని లోటన్నారు. గ్రామ గ్రామాన ప్రతి మండలంలో, వార్డులో సీతారామయ్య ఏచూరి చిత్రపటాలకు నివాళులు అర్పించాలని పార్టీ శ్రేణులు అందరికీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు అబుదారీ రమేష్, కడప శేఖర్, మేకల మహేందర్, రజిత, వనపాకల లింగయ్య, లక్ష్మయ్య, ఉదయ్, మామిడి రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



అఖిలభారత మాజీ అధ్యక్షుడు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ అన్నారు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ మాజీ అఖిలభారత అధ్యక్షుడు కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడుతూ పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటని, 1974లో ఎస్ఎఫ్ఐలో చేరిన సీతారాం ఏచూరి జెఎన్‌యూ లో చేరి యూనివర్శిటీ సమస్యలపై పోరాటం చేశారని. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977-78 వరుసగా 3 సార్లు జేఎన్‌యూ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. వారి మరణానికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులు నిబంధనలకు విరుద్ధంగా వెళ్లొద్దు..

ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్

నవతెలంగాణ మల్హర్ రావు/కాటారం.



గ్రామీణ వైద్యులు నిబంధనలకు విరుద్ధంగా వెళ్ళొద్దని, పరిమితికి మించిన వైద్యం చేయొద్దని, ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్ సూచించారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కుమారస్వామి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణులకు వ్యతిరేకంగా లేదన్నారు. పారా మెడికల్ శిక్షణ తరగతులు పున:ప్రారంభం కోసం ఆయా నియోజకవర్గ వర్గాల్లో, మండలాల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేయాలన్నారు. గ్రామీణ వైద్యులు ఐక్యంగా ముందుకు వెళతూ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీడుదోడ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, ఈసి మెంబర్ లింగన్నపేట శ్రీనాథ్, సీనియర్ వైద్యులు రవి, మల్లేష్, రమేష్‌లు పాల్గొన్నారు.

కొయ్యూర్‌లో ఓటరు జాబితా ప్రదర్శన

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని కొయ్యూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ జాబితాను శుక్రవారం ప్రదర్శించినట్లుగా పంచాయతీ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. ఈసందర్భంగా కార్యదర్శి మాట్లాడారు ప్రదర్శించిన ఓటరు ముసయిదా జాబితాను అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పరిశీలించుకోవాలని, సమస్యలు తమ దృష్టికి తీసుకరావాలని కోరారు.

గణపతి మండపాలలో కుంకుమ పూజలు

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్ :



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులు పూజలు, అర్చనలు, హోమాలు భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు. గణపతి నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు శుక్రవారం మహిళలు గణపతి మండపాలలో అర్చకుల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. వాడవాడలా వెలసిన గణపయ్య పాటలతో, భజనలతో జిల్లా కేంద్రంలోని కాలనీలు మారు మోగుతున్నాయి. పిల్లలు ,పెద్దలు, మహిళలు గణపయ్య భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్...

నవతెలంగాణ-రేగొండ.

హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తారని పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ మట్లాడుతూ అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని, ఇంట్లో ఉన్న వాళ్లని అరెస్ట్ చేయడం ఏంటని , అక్రమ అరెస్టులు చేసి ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం సబబు కాదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా అక్రమ అరెస్టులు ఆపకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ సామల పాపిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కోలుగురి రాజేశ్వర్ రావు, గంపల లింగయ్య, దగ్గు వెంకటేశ్వర్‌రావు, బొక్క భాస్కర్, చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..

నవతెలంగాణ-గణపురం

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని గణపురం బీఆర్ఎస్‌పార్టీ నాయకులు అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా గాంధేయ మార్గంలో శాంతియుతంగా దీక్ష చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేసిన తరుణంలో హైదరాబాద్ (సైబరాబాద్) వెళ్తున్నరనే సమాచారంతో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి, పోలుసాని లక్ష్మీనరసింహారావు, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, దాసరి రవి, తదితరులు ఉన్నారు.

సెంట్రల్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) ఇన్స్పెక్టర్‌గా ఎస్. వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2009 ఎస్సై బ్యాచ్‌కు చెందిన వెంకటేశ్వర్లు మంథని సీఐగా పనిచేస్తూ, భూపాలపల్లి సీసీఎస్ ఇన్స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. శుక్రవారం సీసీఎస్ లో బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఇన్‌స్పెక్టర్ నిర్వహించాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు.

ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల విధులు చాలా కీలకం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ విధులపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలోని మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో గ్రామపంచాయితీ విధులు, బాధ్యతలు, పారిశుధ్యం, చెట్లు పెంపకం, గ్రామ పంచాయతీలు అభివృద్ధి, వీధి దీపాలు, జనన మరణాల రిజిస్ట్రేషన్, ప్రజారోగ్యం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులకు పిపిటి ద్వారా వివరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మలు పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యాలను గ్రామాలలో క్షేత్ర స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారలదేనన్నారు. సర్పంచ్‌ల మాదిరిగానే గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు అన్ని రకాల అధికారాలు



కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులకు గ్రామ పంచాయతీ విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రెండు రోజులకు ఒకసారి ఖచ్చితంగా గ్రామాలను పరిశీలించాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి గ్రామాల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల విధులు చాలా కీలకమైనవని సేవల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో అన్ని శాఖల సిబ్బందితో తరచూ సమీక్షలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గ్రామాలలో కనీస అవసరాలైన విద్యుత్, పారిశుధ్యం, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా రక్షణ చర్యలు, పెండింగ్‌లో ఉన్న రోడ్లు, మురుగునీటి కాల్వల పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి రోజు గ్రామాల్లో పర్యటించి ఉద్యోగులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయాలన్నారు. ప్రత్యేక అధికారులకు గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక అధికారులు గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. సర్పంచ్ ఎన్నికలు జరిగే వరకు పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వహించాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. గణేష్ నిమజ్జనం, దసరా, సద్దుల బతుకమ్మ పండుగలకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పంట నష్టం, వరద ప్రభావిత నష్టాలను అంచనాలు వేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, మండల ప్రత్యేక అధికారులు తహసీల్దార్లు, ఎంపిడిఒలు గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సఖీ కేంద్రం బాధితులకు ఆలంబనగా నిలవాలి..



కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సఖి కేంద్రం బాధితులుకు ఆలంబనగా నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సఖి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్యతో కలసి సందర్శించారు. ఈసందర్భంగా సఖీ కార్యాలయంలో అన్ని గదులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖి కార్యాలయంలో కొనసాగుతున్న సేవలు, బాధితులు, కేసుల వివరాలు, బాధితులకు వసతి కల్పిన, కేసుల పరిష్కారం, పెండింగ్ లో ఉన్న కేసులు తదితర వివరాలను సఖి కేంద్ర నిర్వాహకురాలును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సఖి సేవలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి మొక్కలు నాటారు. సఖి కేంద్రం వెనకాల నిర్మాణంలో ఉన్న చైల్డ్ హోం భవనాన్ని తనిఖీ చేశారు. సఖి కేంద్రం భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరగా మంజూరు చేస్తామని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా బాధిత మహిళలకు మెరుగైన సేవలు అందించాలని బాధితుల కేసుల పరిష్కారంలో చొరవ చూపి సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో సఖి కేంద్రం ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సేవలను విస్తరించి బాధితులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ సఖి కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ అవంతి, సఖి కేంద్ర నిర్వాహకురాలు గాయత్రి, సోషల్ కౌన్సిలర్ మాధవి, అకౌంటెంట్ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన వీఆర్ఏ వారసుల సంఘం జేఏసీ జిల్లా కమిటీ

మంత్రికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



వీఆర్ఏ వారసుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లోని మినిస్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి 81, 85 జీవో ప్రకారం 61 సంవత్సరాల పై బడిన వీఆర్ఏ వారసులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ చెన్నపురి హరీష్ మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా వీఆర్ఏ వారసుల జేఏసీ కమిటీ చైర్మన్ హరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం వీఆర్ఏలు 20555 మంది ఉన్నారని, ఇందులో 81,85 జీవో ప్రకారంగా 16758 మందిని రెగ్యులర్ చేసి ఉద్యోగాలు ఇచ్చారని, మిగిలిన 61 సంవత్సరాలు దాటినా 3797 మంది వీఆర్ఏ వారసులకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని, గత ప్రభుత్వం 81,85 జీవో జారీ చేసిందన్నారు. ఇప్పటికి సర్క్యులర్ జారీ అయి సంవత్సరా కాలం గడుస్తున్నా 61 సంవత్సరాలు దాటినా వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించలేదని, ప్రభుత్వం స్పందించి వీఆర్ఏ వారసులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ గంధం సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూతం రాజు, కోశాధికారి చెన్నూరి కరుణాకర్, మేక మధు, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని వైద్య సిబ్బంది..!



నిరీక్షణలో రోగులు

నవతెలంగాణ మల్హర్ రావు/కాటారం.



అసలే సీజనల్ వైరల్ విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో కాటారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఒకేఒక కంపౌండర్ తప్పా మిగతా సిబ్బంది, వైద్యాధికారి సమయపాలన పాటించకపోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం 10.30 గంటలైనా వైద్యాధికారి రాకపోవడంతో రోగులు ఉదయం 8 గంటల నుంచి నిరీక్షించారు. గత నెల 28న భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు వైద్య సేవలందించాలని ఆదేశించిన సిబ్బంది మారకపోవడం గమనార్హం.

వైద్య సేవలు అందేలా చూడాలి

అక్కల బాపు యాదవ్, యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు

కాటారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో 24 గంటలు వైద్య సేవలు అందిస్తామని ఉన్నతాధికారులు చెప్పడమే తప్ప ఆచరణలో అమలు కావడం లేదు. వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. దీంతో రోగులు ఆసుపత్రి వద్ద నిరీక్షణ చేస్తున్నారు. బుధవారం వైద్యాధికారి 10.30 వరకు రాలేదు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణపురం మండల కేంద్రానికి చెందిన కట్కూరి శ్రీనివాస్ కుమార్తె అశ్విని అనారోగ్యంతో మృతి చెందగా ఆకుటు ంబాన్ని శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. అశ్విని మృతి చెందడంతో పాఠశాల కళాశాల విద్యార్థులు. గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై అంత్యక్రియలో పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రదర్శన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ఎంపీవో ప్రసాద్ ఆధ్వర్యంలో ఓటర్ జాబితా ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు . గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితా ~ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ప్రదర్శించామన్నారు.. ఇట్టి ఓటర్ల జాబితా కాపీ గ్రామ పంచాయతీ ఆఫీసు టేబుల్ పైన ఉందని, సరి చేసుకొని అట్టి కాపీని మరల టేబుల్ పైన పెట్టగలరు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయం లో లిఖితపూర్వకంగా 20వతేదీ వరకు ఇవ్వాలని, ఇట్టి ఓటర్ల జాబితా ఫిబ్రవరి 2024 వరకు నమోదైన ఓటరు జాబితా ప్రకారం ఉంటుందని, ఫిబ్రవరి 2024 తరువాత నమోదు చేసుకున్న వారు ఇందులో ఉండవని ఎంపిఓ తెలిపారు.

అప్రెంటిస్ షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కోల్ బెల్ట్:

ఐటిఐలో శిక్షణ పొందిన యువతీయువకులకు సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో అప్రెంటిస్ షిప్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భూపాలపల్లి ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024- 25 సంవత్సరానికి వివిధ ట్రేడ్ల ఐటిఐ(ఎన్సివిటి) అభ్యర్థులకు మినిస్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ నందు నేషనల్ అప్రెంటిస్ షిప్ ప్రమోషన్ స్కీం ఎన్ఏపిఎస్ వెబ్ పోర్టల్ నందు అభ్యర్థులు ముందుగా తమ వివరాలు పొందుపరచాలని తెలిపారు. అప్రెంటిషిప్ శిక్షణ పొందగోరు అభ్యర్థులు ప్రభుత్వ వెబ్ పోర్టల్ www.apprenticeshipindia.org లో తమ పేర్లను నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే కంపెనీ వెబ్ పోర్టల్ www.scclmines.com/apprenticeshipలో ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. లేకపోతే దరఖాస్తులు తిరస్కరించబడతాయని, సింగరేణి వెబ్ పోర్టల్ ఈనెల 23 వరకు అందుబాటులో ఉంటుందని, ఈనెల 24 లోపు అభ్యర్థులు తమ దరఖాస్తులను ఏరియాలో ఎంవీటీసీ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

మీటర్లు లేకుంటే గృహజ్యోతి వర్తించదు

విద్యుత్ ఏఈ శ్రీకాంత్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్


విద్యుత్ మీటర్లు లేకుంటే గృహజ్యోతి పథకం వర్తించదని మండల ఏఈ శ్రీకాంత్ వివరించారు. శుక్రవారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ మండలంలో ప్రజలకు గృహ జ్యోతి పథకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా రాబోవు ప్రజాపాలన గ్రామసభల్లో నూతన విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోవాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ పరంగా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని వెల్లడించారు పూర్తి వివరాలకు సంబంధిత లైన్‌మెన్, లైన్‌ఇన్స్‌పెక్టర్లను సంప్రదించాలని కోరారు.

కార్మిక సంక్షేమమే ఎఐటీయూసీ ధ్యేయం

లాభాల వాటా, దీపావళి బోనస్ మెరుగ్గా ఇప్పిస్తాం

ఎఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్


నవతెలంగాణ -కోల్ బెల్ట్ :



కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ) పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎఐటీయూసీ కొమురయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయ జోక్యం మీ విపరీతంగా ఉన్న నేపథ్యంలో కోర్టుకు వెళ్లి సింగరేణిలో ఎన్నికలు పెట్టే విధంగా ఏఐటీయూసీ కృషి చేసిందని పేర్కొన్నారు. ఈనెల 9న హైదరాబాదులో ఎఐటీయూసీ గుర్తింపు సంఘంగా అగ్రిమెంట్ పత్రం తీసుకోవడం జరిగిందని, యాజమాన్యంతో మాట్లాడి నాలుగు సంవత్సరాలకు పెంచే విధంగా చూస్తామని తెలిపారు. కార్మిక సమస్యలు పరిష్కరించడానికి రెండేళ్ల కాల పరిమితి సరిపోదని ఆ కాలం పరిమితిని పెంచే విధంగా చర్యలు చేపడతామన్నారు. గుర్తింపు పత్రం అందజేయడంలో యాజమాన్యం జాప్యం చేసిందని, గుర్తింపు పత్రం లేకపోవడం వల్ల స్ట్రక్చర్ మీటింగ్ లు జరగకుండా కార్మిక సమస్యలు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు పోతామని తెలిపారు. అదేవిధంగా లాభాల వాటా, దసరా అడ్వాన్స్, దీపావళి బోనస్‌లపెంపు, మారుపేర్ల ను వన్ టైం సెటిల్‌మెంట్‌గా సరిచేయడం కోసం త్వరలోనే సింగరేణి యాజమాన్యాన్ని కలిసి గతం కంటే మెరుగైన లాభాల బాట వచ్చే విధంగా ముఖ్యమంత్రిని కలవడం జరుగుతుందని వివరించారు. గుర్తింపు సంఘంగా గెలిచిన నుండి రెండు సమస్యలను ఇప్పటికే పరిష్కారం చేయడం జరిగిందని అందులో సింగరేణి స్కూళ్లలో సీబీఎస్ఈ సిలబస్, బదిలీ వర్కర్స్ ప్రమోషన్ లను అమలు సాధించడం జరిగిందని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మాతంగి రాంచందర్, నూకల చంద్రమౌళి, చంద్రయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపంలో కుంకుమ పూజలు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని అంగడి బజార్‌లోని వినాయక మండప కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక పసుపు కుంకుమ లక్ష్మీ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి భారీసంఖ్యలో మహిళలు హాజరై కుంకుమ పూజలు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

ఉన్నతికి ఊతం.. గణితం : ఆర్డీవో డీఎస్ వెంకన్న



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గణితములో కీలకభావనలు సరిగ్గా అందకనే గణితం అంటే విద్యార్థుల్లో భయం ఏర్పడుతుందని, గణిత ఫోబియాను పోగొట్టడం ఉపాధ్యాయుల బాధ్యతని, ఉన్నతికి ఊతం గణితం అని స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. కేంద్రంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీసరగండ్ల సంపత్‌అధ్యక్షతన 6, 7వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలో గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో డిఎస్ వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్రిచ్మెంట్ ఇన్ బేసిక్ ఆపరేషన్స్ అఫ్ మాథమాటిక్స్ పేరిట రచించిన గణిత పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ గత విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో వివిధ సబ్జెక్టులలో విద్యార్థులు ఆశించిన అభ్యసన సామర్థ్యాలను సాధించాలని తొలి మెట్టు ఉన్నతి లాంటి కార్యక్రమాలు కొనసాగిస్తుందని, ఇందుకు ఉపాధ్యాయులకు పలు శిక్షణలు సమావేశాలు ఏర్పాటు చేసి సూచనలు అందించారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉన్నత పాఠశాలలో గణిత కీలక భావనలను అర్ధవంతంగా, ఆసక్తిగా, సులభంగా, స్వయం అభ్యసన చేసేలా పుస్తకాన్ని రూపొందించి, ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న గణిత ఉపాధ్యాయులు సుతారి మురళీధర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. రవికుమార్, శ్రీధర్, శ్రీకాంత్, శైలజ, చక్రధర్, ఝాన్సీ, చంద్రశేఖరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుంటూ మండలాన్ని ఏడాదిన్నర కాలంలో మీరు గుర్తించే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రామాలయంలోని ఆవరణంలో ఆలయాల అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ మంచాల ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ దశల వారీగా ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేసుకుందామన్నారు. మండలాన్ని వరంగల్ జిల్లాలో కలపాలనే డిమాండ్ ఉంది. వరంగల్ జిల్లాను 6ముక్కలు చేసి జిల్లాకు ఉన్నపరువును, ప్రతిష్టను నాశనం చేశారు. తప్పకుండా జిల్లాల పునర్ వ్యవస్తీకరణ జరుగుతుందని అవకాశం వచ్చినప్పుడు మండలాన్ని హనుమకొండ జిల్లాల కలపడానికి కృషి చేస్తానన్నారు. మండలాన్ని అన్ని రకాలుగా అభివద్ధి చేసుకొని నియోజకవర్గంలో ఆదర్శ మండలంగా తీర్చిదిదుకుందామని అన్నారు. మండల కేంద్రంలోని వాడవాడకు, గల్లీగల్లికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరెన్ని అసత్యాలు, దుష్ప్రచారాలు చేసినా వారందరికీ బుద్ధి చెప్పే విధంగా తీర్పు ఇచ్చిన మీ అందరకి శిరస్సు వంచి కతజ్ఞతలు తెలిపారు. మన గ్రామాన్ని, మండలాన్ని, నియోజకవర్గాన్ని అభివద్ధి చేసుకోవాలంటే మీ అందరి సహకారం చాలా అవసరమని అన్నారు.

నా దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని, ఏడాదిన్నర కాలంలో జఫర్గడ్ మండలంలో మీరు గుర్తించే విధంగా అభివద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అన్నే బోయిన బిక్షపతి, తాటికాయల యాకయ్య, కన్న సోమశేఖర్, పిఎసిఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మాజీ ఎంపీపీ సుదర్శన్, కట్ట మనోజ్ రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్యలు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట రియాల్టర్ల ధర్నా

నవతెలంగాణ-జనగామ

తమ సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ శుక్రవా రం జనగామ సబ్ రిజిస్టర్ కార్యాల యం ముందు రియల్టర్లు ఆందోళ నకు దిగారు. గతంలో మాదిరిగానే నాలా కన్వర్షన్‌తో పాటు పార్ట్ ఆఫ్ రిజిస్ట్రేషన్లు కూడా చేయాలని డిమాండ్ చేస్తూ సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జనగామ రియాల్టర్ల సంఘం నా యకులు తొట్టె కృష్ణ, మందాటి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ గతంలో నాలా కన్వరషన్లు, పార్ట్‌ఆఫ్‌లు రిజిస్ట్రేషన్ చేసే వారని కానీ ఇప్పుడు ఇంచార్జిగా వచ్చి న సబ్ రిజిస్టర్ ఏదో సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ రిజిస్ట్రార్ ప్రవర్తన వల్ల అప్పుడు ప్లాట్లు కొనుగోలు చేసిన వా రు ఇప్పుడు అవసరానికి అమ్ముకుందామంటే వీలు లేకుండా పోయింద న్నారు. అన్నిజిల్లాలలో రిజిస్ట్రేషన్లు అవుతున్నా జనగామలో మాత్రం సాకులు చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేయడంలేదన్నారు. కాగా సబ్ రిజిస్టార్ రామకష్ణను వివరణ అడగగా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్లు చేస్తున్నామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో రియాల్టర్ల సంఘం నాయకులు ఆర్ సతీష్, తొట్టి హరి సింగ్, ఎండి గులాం తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



ధరణి సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి పెట్టాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా కోకన్వీనర్ కాసోజు బ్రహ్మచారి ప్రభుత్వాన్ని కోరారు. ధరణిలో నెల కొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తహసిల్దార్ శ్రీని వాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడు తూ ధరణి సమస్యలతో గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు భూ సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గాడిపెళ్లి యాకన్న, టీం సభ్యులు రాడపాక సందీప్ తదితరులు పాల్గొన్నారు

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డీఏలు ప్రకటించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిటిఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు చొక్కయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పాలకుర్తి మండల శాఖ అధ్యక్షులు చిదురాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి షరీఫ్, ఎండి అప్సర్, మండల కమిటీ బాధ్యులు పి కమలాకర్ రెడ్డి, డి సూర్యప్రకాష్, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

పసికందు మృతదేహం లభ్యం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామం సమీపంలోని ఆర్టీసీ కాలనీ వద్ద నెల్లుట్ల పెద్దచెరువు సమీపంలో ప్లాస్టిక్ కవర్లో పసికందు మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ముక్కుపుచ్చలారని పసికందును ప్లాస్టిక్ కవర్లో చిట్టి మూట కట్టి పడేసి వెళ్లినట్లు పేర్కొన్నారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

డిజెలు పెడితే చర్యలు తప్పవు : ఎస్సై

నవతెలంగాణ-పాలకుర్తి

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం సందర్భంగా డి జేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ డీజే నిర్వాహకులను హెచ్చరించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఎం లింగారెడ్డి తో కలిసి డీజే నిర్వాహకులకు అవగాహన కల్పించారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు ఏర్పాటు చేస్తే అధిక శబ్దంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడతారని తెలిపారు. అధిక శబ్దం వచ్చే పరికరాలను వాడరాదని స్పష్టం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలను ఉల్లంఘించి డీజేలు వాడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్/నర్మెట్ట



గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమీపంలోని నెల్లుట్ల చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్రనాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్ దీపాలను, బ్యారికేడ్ లను ఏర్పాటు చేయాలని, గణేష్ విగ్రహ నిమజ్జనాలకు క్రేన్ లను, తెప్పలను సరిపడా అందుబాటులో ఉంచాలని, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సిబ్బందిని నియమించాలని, అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, నిమజ్జన ప్రదేశాల్లో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జనగామ ఏసీపీ పార్థసారథి, జనగామ ఆర్డీఓ కొమురయ్య, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అపరమేధావి సీతారాం ఏచూరికి ఘన నివాళులు







నవతెలంగాణ-జనగామ

అపర మేధావి, ప్రజా ఉద్యమ నేత, సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి సిపిఎం పార్టీ శ్రేణులతో పాటు ప్రజాసంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. అనారోగ్యంతో గురువారం ఢిల్లీలో మతి చెందిన సీతారాం ఏచూరికి జనగామ జిల్లాలోని ఆయా మండలాలతో పాటు జనగామ పట్టణంలోని పలు వార్డులలో ప్రజాసంఘాల నాయకులు సిపిఎం శ్రేణులు ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతారాం ఏచూరి ప్రజా ఉద్యమ పటిమను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని చెబుతూ తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఐద్వా ఆధ్వర్యంలో నివాళులు...

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రపంచ మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ పట్టణంలో నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు సంతాపం తెలిపారు. అనంతరం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం వా మపక్ష ఉద్యమానికి దేశానికి తీరని లోటన్నారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై ప్రజా సమస్యలపై గల మెత్తి పరిష్కారానికై దిశా నిర్దేశం చూపిన గొప్ప మేధావి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐద్వా మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి, పట్టణ అధ్యక్షురాలు కొండ వరలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు చీర రజిత, మోకు భవాని, బూడిద అంజమ్మ, చింతల శ్రీలత, పట్టణ కమిటీ కమిటీ సభ్యులు సౌందర్య, బిట్ల లక్ష్మి సునీత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో...

జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 1,2,4,10 వార్డులలో సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజల కోసం తమ తుది శ్వాస వరకు పని చేసిన ప్రజా నేత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభ లో ముఖ్యఅతిథిగా పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో సమకాలిన నాయకులలో అగ్రగన్యుడు సీతారాం ఏచూరి అన్నారు. కార్యక్రమంలో బూడిది అంజమ్మ, చీర రజిత, బిట్ల లక్ష్మి, ఎర్ర రజిత, లింగాల సుగుణ, సుజాత, పద్మ, హేమలత, ముసపట్ల జ యి, ఏనుగుల కమల, బాబురావు, అండాలు, స్వప్న, గంగమ్మ మంజుల పాల్గొన్నారు.

గురువారం అనారోగ్యంతో మరణించిన సీపీఐ(ఎం) జాతీయ నేత ఆల్ ఇండియా కార్యదర్శి ఏచూరికి వడ్లకొండలో పార్టీ శాఖ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మద్దోజు రామసక్కం, బొట్టుసూరి మహేశ్వరం, సత్తయ్య, పేరమైన కొమురయ్య, బర్ల ఇస్తారి, దండబోయిన సికిందర్, ఏసబోయిన సత్తయ్య కాస జగన్, గుండె కిష్టయ్య, హరేళ్ల సిద్ధయ్య,ఆరేళ్ల మురళి, సట్ల ఉప్పలయ్య, శివలు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రంలో, రఘునాథపల్లి, చిల్పూర్ మండలంలో గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో భారత కమ్యునిస్టు పార్టీ(మార్క్సిస్టు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్య సభ సభ్యులు, కామ్రేడ్ సీతారాం సంతాప సభ చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి మండల కార్యదర్శులు మునిగెల రమేష్, సాదం రమేష్, గంగాపురం మహేందర్ పూలమాలలువేసి నివాళులర్పించారు. నియోజక వర్గ కేంద్రంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ కమ్యునిస్టు యోధుడు కామ్రేడ్ సీతారాం సీతారాం ఏచూరి మరణం భారతదేశ వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమగోని చంద్రయ్య, సింగారపు నర్సింగరావు, గొలనుకొండ చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, పొదల నాగరాజు, గట్ల మల్లారెడ్డి, రామరాజు, భీమయ్య, కుర్ర ఉప్పలయ్య, చిలుముల్ల భాస్కర్, సిద్దుల సుదర్శన్, లవకుమార్, పరమేష్, రాజు, యాదగిరి, సాంబరాజు, మల్లయ్య, ఎల్లయ్య, శాఖా కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏచూరి మతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు : సిపిఎం

పాలకుర్తి రూరల్ : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మతి దేశానికి , కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న , మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని గూడూరు, మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చౌరస్తాలో సీతారాం ఏచూరి మృతిపట్ల సిపిఎం పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో సోమసత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, పనికిర రాజు, పనికిర భాస్కర్, రవి, వేల్పుల కొమురయ్య, రంజిత్, మ చ్చుపాడు సమ్మయ్య, శేరిపల్లి కొమురయ్య జి .శాంత, రేణుక, ఎల్లమ్మ, జి. రాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళి అర్పించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు రాపర్తి సోమయ్య, సిపిఐ మండల కార్యదర్శి జివారి రమేష్ మాట్లాడుతూ ఏచూరి మతి వామపక్ష పార్టీలకు తీరని లోటు అని తెలియజేశారు. ఏచూరి మృతి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంతాప కార్యక్రమంలో కాట సుధాకర్ ,సాగి నరసింహం, కాట భాస్కర్, వెంకన్న, రాజు,సముద్రాల వీరన్న, దాక్య, వీరన్న ,మంచోదు నారాయణ, రామచంద్ర ,యాదగిరి, మల్లయ్య,వాసం రమేష్ సంతాపం వ్యక్తం చేశారు.

దేవరుప్పుల : విద్యార్థి దశనుంచే ఎర్రజెండా పట్టి ఎంతో మంది కామ్రేడ్లను తయారు చేసిన ఎర్రని సూర్యుడు సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం గురువారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా







సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ మండలంలోని నీర్మాల గ్రామంలో కాసం కష్ణమూర్తి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటి వెంకట్ రెడ్డి, పయ్యావుల బిక్షపతి, కాసర్ల మాధవరెడ్డి, యాదిరెడ్డి, వండకొండ్ల చిన్నఅంజయ్య, మహిబెల్లి, సింగారపు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా



- రాజకీయంగా సేవ చేయడానికే వచ్చాను
- ప్రజలు గుణపాఠం చెప్పినా తీరుమారని ఎర్రబెల్లి
- కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-పాలకుర్తి

కొత్త, పాత అనే తేడా లేకుండా కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల రెడ్డి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వీరమనేని యాకాంతారావు, పాలకుర్తి మాజీ ఎంపీటీసీ ఎడవల్లి పురుషోత్తం, శాతాపురం మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ కన్వీనర్, పాలకుర్తి దేవస్థానం మాజీ డైరెక్టర్ గూడూరు గ్రామానికి చెందిన చిక్కుడు రాములు, వల్మీడి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు చెరుకు ప్రభాకర్, దేవరుప్పుల మండలం కోలుకొండ తాజా మాజీ సర్పంచ్ కుర్నాల రవి తో పాటు మండలంలోని పాలకుర్తి, శాతాపురం, గూడూరు, వల్మిడి, నర్సింగాపురం గ్రామాలకు చెందిన సుమారు 500 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు గుణపాఠం చెప్పినా తీరు మారలేదని విమర్శించారు. ఓటమిని అంగీకరించకుండానే కుట్రలు చేస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీలో చేరే బిఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకుంటున్నాడని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో మాజీ మంత్రిని పాలకుర్తి నియోజకవర్గం నుండి శాశ్వతంగా పర్వతగిరికి పంపించాలని కార్యకర్తలకు సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సేవ చేసేందుకే అమెరికా నుండి పాలకుర్తి కి వచ్చామని, దోచుకోవడానికి, దాచుకోవడానికి రాలేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేల ప్రకారమే కార్యకర్తలందరికీ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, రాపాక సత్యనారాయణ, నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి రాఘవరావు, నల్ల శ్రీరాములు, ధారావత్ రాజేష్‌నాయక్, తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, పెదగాని సోమయ్య, చక్రాల రఘు, ఆంగోత్ వినోద్ లోక్‌నాయక్, వంగాల మల్లారెడ్డి, అనుముల మల్లారెడ్డి, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, జలగం కుమార్, గడ్డం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ నాయక్, మనమ్మ, ఐలేష్, హరీష్, భాస్కర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఆయన మాట్లాడాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీని ఖాళీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు.

ప్రైవేటు పాఠశాల యాజమాన్య నిర్లక్ష్య ధోరణితో విద్యార్థి మృతి..?

- ఆత్మహత్య చేసుకుని పదో తరగతి విద్యార్థి మృతి
- పాఠశాల నిర్వహణలపై విద్యాధిధాకారుల నిఘా కరువు
- మృతికి యాజమాన్యమే కారణమంటున్న తల్లిదండ్రులు
- పాఠశాల ఎదుట మోహరించిన పోలీసులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని శివునిపల్లిలో సెయింట్ థామస్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి రైలు కింద పడి గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. యాజమాన్య నిర్లక్ష్యంతోనే బలయ్యాడని మతుడి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నియోజక వర్గ పరిధిలోని జఫర్‌గడ్ గ్రామానికి చెందిన కొడారి రాజు, రమ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దవాడైన కొడారి రాజ్ కుమార్ మండలంలోని శివునిపల్లి గ్రామంలోని సెయింట్ థామస్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతూ అక్కడే ఉంటున్నాడు. ఈక్రమంలో ఇటీవల శివునిపల్లికి చెందిన కొందరు ప్రయివేట్ వ్యక్తులు విద్యార్థి రాజ్‌కుమార్‌పై దాడి చేసినట్లు మతుడి కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు. ఇటీవల ఈ ఘటన జరిగిన నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం వారిని అడుగగా పొంతన లేని సమాధానం చెబుతున్నారని, చదువుపై ఒత్తిడి అధికంగా చేస్తున్నారని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయబోతున్న క్రమంలో తమకు ఈ విషయం తెలిసిందని మతుడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పాఠశాల యాజమాన్యం కనీసం వార్డెన్ లేకపోవడం, యాజమాన్యానికి తెలియకుండా పాఠశాల నుంచి ఎలావిద్యార్థి బయటి కొస్తాడు అనీ, కనీసం బయటి వ్యక్తులు విద్యార్థిపై దాడికి పాల్పడితే తల్లిదండ్రులకి ఎలాంటి సమా చారం ఇవ్వలేదని, పాఠశాలలో చదువుతున్న హాస్టల్ విద్యార్థులపై పర్యవేక్షణ కరువైందని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో వ్యాపార నిలయాలుగా మారిన ప్రయివేట్ పాఠశాలలపై ఉన్నతాధికారుల నిఘా లేకపోవడంతోనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మతుడి బంధువులు అంటున్నారు. ఈ క్రమంలో పాఠశాల ఎదుట ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసులు మోహరించారు. యాజమాన్య ప్రిన్సిపాల్ కేసీ జాన్ బస్సీని వివరణ కోరగా టాయిలెట్ కోసమని బయటికి వచ్చి, గోడ దూకి పారిపోయాడు.



తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని, పరిసర ప్రాంతాలంతా వెతికిన ఆచూకీ లభించలేదన్నారు. రైలు కింద పడి విద్యార్థి మతి చెందడం బాధాకరమని ప్రిన్సిపాల్ అన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై అరికపూడి గాంధీ దాడికి నిరసనగా మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ చేపట్టిన నేపథ్యం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి, కడారి శంకర్, బేతెల్లి రాజిరెడ్డి, చిర్ర చందర్ గౌడ్ అనుమల రాజయ్య లక్ష్మన్ లను పోలీసులు ఉదయం అరెస్టు చేశారు. అక్రమ అరెస్టలతో ఉద్యమాన్ని ఆపలేరని జయపాల్‌రెడ్డి అన్నారు.

గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

జనగామ ఏసీపీ పార్థసారథి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వినాయక నిమజ్జనాన్ని భక్తులందరూఅత్యంత సురక్షితమైన, ప్రశాంతమైన వాతావర ణంలో జరుపుకోవాలని, ప్రజలు ఎవరూ కూడా ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దని, నిమజ్జనం కోసం ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లను చేసిందని జనగామ ఏసిపి పార్థసారథి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పండుగల సందర్భంగా ప్రజలు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ నిమజ్జనాన్ని చట్ట పరిధిలో ప్రశాంతంగా జ రుపుకోవాల న్నారు. రాత్రి 10 తర్వాత ఎలాంటి అనుమతులు ఉండవన్నారు. నిమజ్జనం సందర్భంగా డీజేలను, మైకులను ఉపయోగించొద్దు చెప్పారు. భక్తులు ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా, పోలీసులకు సహకరిస్తూ ప్రభు త్వం చేసిన ఏర్పాట్లను తీసుకుంటూ ప్రశాంతంగా ఉండాలని కోరారు.

అసంపూర్తి పనులను పూర్తి చేయాలి
ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బంజారా నగర్ లో ఇటీవల ఎస్డీఎఫ్ నిధుల కింద మంజూరి అయి పనులు ప్రారంభించి ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని కోరుతూ శుక్రవారం స్థానికులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా 5వ వార్డు కౌన్సిలర్ ధరావత్ సునీత జై సింగ్ మాట్లాడుతూ 5వ వార్డులోని పలు కాలనీలలో సిసి రోడ్లు మంజూరు కావడంతో ఆపనులను ప్రారంభించడం జరిగిందని, ఆ పనులను ఆపివేయడంతో పూర్తి కాకుండా ఆగిపోయాయన్నారు. ఆగిపోయిన పనులను ప్రారంభించే విధంగా కృషి చేయాలని కోరారు. వాటితోపాటు గిరిజన కమిటీ హాల్ నిర్మాణం కొరకు రూ.20 లక్షలు మంజూరు కావడం జరిగిందని ఆపనులను ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా పెద్ద చెరువు కింద బందుకుంట మత్తడి తెగిపోవడంతో రైతులు రెండు పంటలు చేసుకోలేదని, ఆ మత్తడిని మరమ్మతు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధారావత్ బీమా నాయక్, వార్డు అధ్యక్షుడు బాలు నాయక్, భూక్య శ్రీనివాస్, గణేష్, బిచ్చ నాయక్, రామచంద్రు, పూలు, అమ, బాసు, సోమన్న, మంగు నాయక్, జగన్, సురేష్, గోపి, సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మన గ్రోమోర్ వాటర్ ప్లాంట్ వితరణ
రూ. 4 లక్షల వ్యయంతో ఏర్పాటు
గ్రోమోర్ ఏవీపీ విశ్వనాథన్ చేతుల మీదుగా ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవంగర:



మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఆర్వోవాటర్ ప్లాంట్‌ను కోరమండల్ మన గ్రోమోర్ సంస్థ ప్రతినిధులు వితరణ చేశారు. రూ.4 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను గ్రోమోర్ ఏవీపీ హెచ్ఆర్ విశ్వనాథన్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జోనల్ హెచ్ఆర్ మానస, వరంగల్ డీజీఎంతో కలిసి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. విద్యార్థుల తాగునీటి కోసం అడిగిన వెంటనే పాఠశాలకు 1000 లీటర్ల సామర్థ్యం గల ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ చేసిన మన గ్రోమోర్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఏరియా మేనేజర్ శివకోటి రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ మహేష్, స్టోర్ మేనేజర్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణాకర్ రెడ్డి, పూర్ణచందర్, నరేష్, ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, తఖీ పాషా, ముఖేష్, గౌరీ శంకర్, శ్రీధర్, సత్యం, రమేష్ ,సారయ్య, సువర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మాన్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో..
వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ
ఇన్ఫోసిస్ కార్పొరేట్ వారి సౌజన్యంతో 150 కుటుంబాలకు అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రావిరాల గ్రామంలోని వరద బాధితులకు నిర్మాన్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ కార్పొరేట్ వారి సహకారంతో 150 కుటుంబాలకు 17 రకాల వస్తువులను పంపిణీ చేసినట్లు నిర్మాన్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ ఉషాకర్ తెలిపాడు. రావిరాల గ్రామంలోని గురువారం ఎంపీడీవో బాలరాజు చేతుల మీదుగా నిత్యవసర సరుకులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మా సంస్థ లక్ష్యమన్నారు. మా సంస్థ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ కార్పొరేట్ సహకారంతో ఈగ్రామాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో ఈ గ్రామంలో 150 కుటుంబాలకు 17 రకాల నిత్యవసర సరుకులను ఒక బస్తాలో వేసి ఒక కిట్టుగా తయారు చేశామన్నారు. ఒక కిట్టు విలువ రూ.3వేలు ఉంటుందని ఇలా 150 కుటుంబాలకు అందజేశామన్నారు. ఈ 17 రకాల నిత్యావసర సరుకులను అందించిన నిర్మాన్ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపకులు మయూరి పట్నాలకు రావిరాల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నిర్మాన్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్లు మహేష్, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అరుణ మాజీ ప్రజాపతినిధులు, వరద బాధితులు గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పార్కులను అభివృద్ధి చేయడమే లక్ష్యం
మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ ప్రజలకు ఆహ్లాదం అందించేందుకు పార్కులను పునరుద్ధరిస్తున్నట్లు వైస్ చైర్మన్ మారినేని వెంకన్న తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో పార్కు పునరుద్ధరణ పనులను వెంకన్న ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవిరఘు ఆధ్వర్యంలో పార్క్‌లో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మూలగుండ్ల వెంకన్న టీఎన్జీవోస్ నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాస్, ఎన్జీవోస్‌కాలనీవాసులు, యశ్వంత్ తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, బాలు ఉస్మాన్, వార్డు ప్రజలు, నాగలక్ష్మి మేకవాణి, భారతి, అశ్విని, మాధవి, పార్వతి, కళ్యాణి దివ్యలత, స్వాతి, స్వప్న రోజా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన న్యూడెమోక్రసీ బృందం

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలోని రామచంద్రాపురం పంచాయతీలో రామ గుండాల, పెంకుతండా, కొత్త తండా గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక ఇండ్లు దెబ్బ తిన్నాయి. కొన్ని ఇండ్లు పూర్తిగా మరికొన్ని పాక్షికంగాను ధ్వంసమయ్యాయి. శుక్రవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ బృందం ఆపంచాయతీలో పర్యటించి బాధితులను పరామర్శించింది. ఈసందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ప్రసంగిస్తూ కొత్తతండా, పెంకుతండాలలో సుమారు 15 ఇండ్లు వర్షాలకు దెబ్బతిన్నాయని వారందరికీ ప్రభుత్వం నూతన ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాధికారులు ఆ పంచాయతీలో 2,3 మాత్రమే కూలినట్లు రికార్డులో చూపిస్తున్నారని, సమగ్ర పరిశీలన జరిపి భారీ వర్షాల వలన ఇండ్లు దెబ్బ తిన్న వారందరిని ఆదుకోవాలన్నారు. పంటలు నష్టపోయిన వారిని సైతం ఇంతవరకు అధికారులు సందర్శించలేదని, వర్షాలకు నష్టపోయిన పంట పొలాలన్నింటికీ నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ..

రామగుండాల, కొత్తతండా, పెంకుతండాలలో ఇండ్లు పూర్తిగా ధ్వంసమైన నాలుగు కుటుంబాలకు న్యూడెమోక్రసీ బృందం నిత్యవసర వస్తువులు బట్టలు అందజేశారు. బయ్యారంకు చెందిన దాతలు చల్లగుండ్ల గోపయ్య, కత్తి రమేష్‌ల సహకారంతో బియ్యం, పప్పు, మంచి నూనె, ఉల్లిగడ్డలు, చింతపండు, దుప్పట్లు, బట్టలు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బానోతు నరసింహ, పార్టీ ప్రజాసంఘాల నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, భూక్య రాము, గుగులోతు ధర్మ, సజ్జా జలేంధర్, చందనబోయిన ఉపేందర్, దొండ మల్లయ్య, గట్ల లచ్చయ్య, హరిచంద్, మాడే రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.20 లక్షల జాతీయ ఆయుష్ మిషన నిధుల ద్వారా తొర్రూరు పట్టణంలో నిర్మించిన నూతన ప్రభుత్వ ఆస్పత్రి భవనాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌అనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుర్వేదం అతి ప్రాచీనమైనదని, దీనిని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయుష శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ బి.ప్రమీలా దేవి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్.మురళీధర్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, ఆర్డీవో నరసింహారావు, తహసిల్దార్ శ్రీనివాస్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నిరంజని, రవికుమార్, జ్వలిత, మిరాజ్, ప్రియాంక, మానస, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



ఎంపీ పోరిక బలరాంనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో వివిధ రోగాలతో జ్వరాలతో చేరిన వారికి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీ పోరిక బలరాం నాయక్ ఆదేశించారు. శుక్రవారం ఎంపీ బలరాం నాయక్ మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో కేసముద్రం మండల ఇంటికన్నె గ్రామానికి చెందిన తాడబోయిన విజయ్ అకాల వర్షాలతో ఇంట్లోకి నీరు వచ్చి తీవ్ర నష్టం కలగడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసుకోగా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎంపీ పరామర్శించారు. అలాగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బాధితులకు అందుతున్న వైద్య సేవల గురించి రోగులను, స్థానికులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి వైద్యులతో ఎంపీ బలరాం నాయక్ సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రోగులకు అందిస్తున్న వైద్య సౌకర్యాలను ఆరా తీశారు. రోగుల పట్ల బాధ్యతతో వైద్యులు, సిబ్బంది మెలగాలని తెలిపారు. అదే విధంగా అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గ్రామాల్లో, ఆస్పత్రిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సమన్వయం ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ లకావత్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, టిపిసిసి మెంబర్ గూగులోత్ దస నాయక్, గూడూరు మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్.వెంకటేశ్వర్లు, కదిరే సురేందర్, వెంకట్ నాయక్, వంశీ నాయక్, యాకూబ్ పాషాలు పాల్గొన్నారు.

ఏచూరి మరణం కమ్యూనిస్టులకు తీరని లోటు..





ప్రపంచ మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి విప్లవ జోహార్లు
సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూరు

కమ్యూనిస్టు పోరాట యోధుడు, సీపీఐ (ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టులకు తీరని లోటు అని సీపీఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. శుక్రవారం తొర్రూరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం దగ్గర సీపీఐ (ఎం) అఖిలభారత కార్యదర్శి, ఉత్తమ పార్లమెంటేరియన్, కామ్రేడ్ సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామ్రేడ్ ఏచూరి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. వారి మరణం సీపీ (ఎం) పార్టీకి, భారత ప్రజానీకానికి తీరని లోటని, సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలు అంతా కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కట్టుబడి ఉండాలని బొల్లం అశోక్ కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కార్యదర్శి ఎండి యాకోబ్, మండల కమిటీ సభ్యులు జోనక దుర్గయ్య, సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీను, దస్తగిరి, రాజబాబు, శ్రీను, వెంకన్న, రవి, భాస్కర్, సాంబయ్య, స్వామి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ:

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ఘన నివాళి అర్పించారు. శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో సీపీఐ (ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏచూరి మతికి సంతాపం తెలిపారు. అనంతరం ఆయనకు ఘన నివాళ్ళతో అరుణాంజలి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న , గ్రామ కార్యదర్శి జిన్నా లచ్చన్న, సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, మండల నాయకులు కొండ ఉప్పలయ్య, సభ్యులు కామిడ్ల వెంకన్న, మాజీ వార్డు సభ్యురాలు జిన్న మాధవి, నందిపాటి ఉప్పలమ్మ, జినక సైదులు, జినక జామ్మూర్తి, సుజాత, శ్రీదేవి, తదితరులు ఉన్నారు.

గుండెపుడి గ్రామ శాఖ ఆధ్వర్యంలో...

మండలంలోని సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి గుండ గాని మధుసూదన్ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి కి సంతాపం తెలిపి ఆయనకు ఘనంగా నివాళులర్పించి రెడ్ సెల్యూట్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల నాయకులు అల్లి శ్రీనివాసరెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి షరీఫ్, సభ్యులు, బోడపట్ల రాజశేఖర్, వీరన్న, గణేష్ తదితరులు ఉన్నారు.


సీఐటీయూ ఆధ్వర్యంలో సంతాపం...

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, కార్మికుల కోసం పార్లమెంటులో గొంతెత్తిన గొప్ప నాయ కుడు సీతారాం ఏచూరి అకాల మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటని బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ (సీఐటీయూ) యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలోని ఏచూరికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వీరస్వామి, పి.యాదగిరి, ముత్తయ్య, భిక్షం, కామిడ్ల వెంకన్న సైదులు, జామ్మూర్తి, రమణ, తదితరులు ఉన్నారు

శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు..

సెప్టెంబర్ 17న ఘనంగా ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లు
కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



శాంతియుత వాతావరణంలో ఘనంగా గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జనం, ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు రెవెన్యూ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్ పట్టణంలో నిజాం చెరువు, తొర్రూరులో పెద్ద చెరువు, మరిపెడలో మాకుల చెరువు, డోర్నకల్ బతుకమ్మ చెరువు, అలాగే గ్రామపంచాయతీ పరిధిలో సూచించిన చెరువులలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేయడం జరిగిందని, శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, సౌకర్యం, గజఈతగాళ్లను, లైఫ్ జాకెట్లను, సిద్ధం చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, విద్యుత్ ప్రమాదాలు, తదితర విషయాలపై స్థానిక గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీస్ రెవెన్యూ మున్సిపల్ గ్రామపంచాయతీ సిబ్బందిలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో వాగులలో నిమజ్జనం చేయకూడదని సూచించారు. మహబూబాబాద్ జిల్లాలో సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం ముఖ్య అతిథి చేత జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వేడుకలకు వచ్చే అతిథులు, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు పక్కా ప్రణాళికతో నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు, ఎస్పీడీసీఎల్, జడ్పీ సీఈఓ నర్మదా, ఈఈ ఆర్ అండ్‌బి, ఐబి, భీమ్లా నాయక్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, ఎక్సైజ్ ఫైర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోరాటాల రథసారథి సావిత్రమ్మ..



ఎంపీ ఘన నివాళి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళా పోరాటాల రథసారథి ప్రజా ఉద్యమాల పెన్నిధి మహిళలకు అండదండగా జీవితాంతం కృషి చేసిన మహబూబాబాద్ పట్టణ ఐద్వా అధ్యక్షురాలు సుర్ణపు సావిత్రమ్మ మృతి మహిళా అభ్యున్నతికి తీరని లోటు అని ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం ఎంపీ బలరాంనాయక్,, సావిత్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ 29వ వార్డు కౌన్సిలర్ మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్యను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాప తెలిపారు. ఈకార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య,ేకసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరవెల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దస్రు నాయక్,హెచ్.వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న, బండారు దయాకర్, సురేందర్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రసాద్ నాయక్, వెంకట్ నాయక్, యాకూబ్ పాషా, గూడూరు మాజీ సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్, రాంశెట్టి వీరెందర్, విజయ, వంశీనాయక్, తుళ్ళ ప్రణయ్, హుస్సేన్, బాణోత్ వెంకన్న నాయక్, భరత్,రాందాస్, శివ కృష్ణలు ఉన్నారు

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో..

మహబూబాబాద్:

మహిళల హక్కుల సాధన కోసం అనేక పోరాటాల నిర్వహించి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురాలు సుర్ణపు సావిత్రమ్మ మృతి పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ, సీపీఐ(ఎం) నాయకులు ఆర్ శ్రీరామ్ నాయక్‌లు ఘనంగా నివాళుల ర్పించారు. శుక్రవారం మహబూబాబాద్‌లో సావి త్రమ్మ ఇంటికి వెళ్లి ఆమె భర్త సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్యను పరామర్శించారు సావిత్రమ్మ మృతి మహిళా ఉద్యమాలకు తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు సావిత్రమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గునిగంటి రాజన్న, గౌని వెంకన్న, పూర్ణ, కిరణ్ నాయక్ చిట్టిబాబు బోడ కిషన్ సమ్మెట వెంకన్న శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను గురువారం అర్ధరాత్రి పోలీసులు గూడూరు మురళీధర్ రెడ్డి అరెస్ట్ చేశారు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఇంటిపై దాడి నిరసిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు ఇతర ఎమ్మెల్యేల ఆందోళన చేస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో గూడూరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి, జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మండల మాజీ వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మండల నాయకులు మోహన్‌రెడ్డి, అశోక్‌లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది
నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా పులిగుజ్జ వెంకన్న కేతమ్మల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దైవత్వంతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని చెప్పారు. వినాయక ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు దాతలు పులుగుజ్జ మహేష్-అశ్విని దంపతులు ఝాన్సీ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు రామచంద్రు, యాకన్న రాజు, పూర్ణచందర్, ముకేశ్, సునీల్, రాకేష్, గౌస్, సంతోష్ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

నవతెలంగాణ-గూడూరు



పెండింగ్‌లో ఉన్న డీఏ లను వెంటనే చెల్లించాలని, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పార్నాంది రామయ్య అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో లో ఉన్న నాలుగు డీఏలు, పీఆర్‌సీని 47 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మొదటి తారీకు వేతనాలు అందిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ ఏరియల్స్ సరెండర్ లీవ్స్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్ ఉద్యోగుల బకాయిలు వెంటనే రిలీజ్ చేయాలన్నారు.317 జీవో ద్వారా రాష్ట్రంలో ఉపాధ్యాయులకు స్థానికతను కల్పించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ వ్యాయామ ఉపాధ్యాయులు భాషా పండితులకు న్యాయం చేయాలన్నారు అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరైన నిధులు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీలను డీఎస్సీ ద్వారా వెంటనే పూర్తి చేయాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో మోకాళ్ళ వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు, చుంచ బాలయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన చెరువుల మరమ్మత్తులు
నీటిపారుదల శాఖ ఎస్ఈ సుధీర్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

యుద్ధ ప్రాతిపదికన చెరువుల మర మ్మత్తులు చేపడుతున్నామని నీటిపారుదల శాఖ ఎస్ఈ ఆర్.సుధీర్ తెలి పారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట బలహీనంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. చేపట్టిన పనులను ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ల ఆదేశాల మేరకు మండలంలోని వెలికట్ట, మాటేడు, హరిపిరాల చెరువుల కరకట్టల తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ మండలంలోని చెరువు కరకట్టల బలోపేతం కోసం శాశ్వత పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఈఈ ఆర్ రమేష్ బాబు, డీఈ సునీల్ కుమార్, ఏఈ శ్రీనివాసరావు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు కొమ్ము సోమన్న, కొమ్ము ప్రభాకర్, లష్కర్ వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంప్‌లో పడి మూడేళ్ల బాలుడు మృతి
చిట్యాలలో విషాదం..

నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రమాదవశాత్తు నీటి సంప్‌లో పడి మూడేళ్ల బాలుడు మృతి చెందాడు. ఈఘటన మహబూబాబాద్ జిల్లా, పెద్ద వంగర మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తన్నీరు రమ-వేణు దంపతులకు సాయి శకుంతల్, మన్విత్ శకుంతల్ (3) ఇద్దరు కుమారుల సంతానం. వేణు తొర్రూరు పట్టణ కేంద్రంలో మెడికల్ షాపు నిర్వహిస్తూ, కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయన రోజు మాదిరిగానే పెద్ద బాబు సాయి శకుంతల్‌ను తీసుకుని తొర్రూరుకు వెళ్లాడు. తల్లి, మన్విత్‌ను అంగన్‌వాడీకి పంపించడం కోసం స్నానం చేయించడానికి ప్రయత్నించగా, బాబు ఆడుకోవడానికి బయటికి వెళ్ళాడు. దీంతో తల్లి ఇంటి పనుల్లో నిమగ్నమయింది. ఆ తర్వాత బాబు ఇంటికి వచ్చి ఆడుకుంటూ, పక్కనే ఉన్న నీటి సంప్‌లో పడిపోయాడు. చుట్టుపక్కల ఎక్కడ వెతికినా బాబు కనిపించకపోవడంతో అనుమానం కలిగి నీటి సంప్‌లో వెతికే సరికి బాలుడు విగత జీవిగా కనిపించాడు. బయటకు తీసి చూడగా అప్పటికే బాబు మృతి చెందాడు. మన్విత్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం అనంతరం పోలీసులు బాబు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాలుడి మృతితో చిట్యాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

22 క్వింటాళ్ల నల్ల బెల్లం.. క్వింటా పటిక పట్టివేత
కేసు నమోదు

నవతెలంగాణ-నెల్లికుదురు

అక్రమంగా 22 క్వింటాళ్ల నల్ల బెల్లం ఒక క్వింటా పటికను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు నెల్లికుదురు ఎస్సై చీర రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన గుగులోతు నెహ్రూ అనే వ్యక్తి అక్రమంగా 22 క్వింటాల నల్ల బెల్లం, ఒక క్వింటా పట్టికను ఒక ట్రాక్ లో అక్రమంగా తరలిస్తుంటే ఆలేరు స్టేజి వద్ద పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ రవాణా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎంతటి వారైనా నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లయితే వారిపై చట్టమైన చర్యలు ఉంటాయన్నారు. ఆక్రమంగా నల్ల బెల్లం, పటిక, గంజాయి లాంటి వాటిని తొలగించేందుకు ప్రయత్నించిన సహకరించిన వారిపై చట్టమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నేటి మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల:

నేడు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముల్కనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్‌జాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈవైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్, డెంటల్, కంటి, ఆయూష్ డాక్టర్‌లచే పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నవతెలంగాణ-కాశిబుగ్గ

సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కరీమాబాద్ ఏరియాలో వరద బాధితులకు విరాళాలు సేకరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రెండు తెలుగు రాష్ట్రాలలోని ఖమ్మం, విజయవాడ, తదితర ప్రాంతాలలో



వరదల వల్ల వేలాది కుటుంబాలు నీట మునిగి, రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణ నష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగిందన్నారు. వారిని ఆదుకోవడానికి మానవతా దక్పథ్యంతో సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాలు రూ.2391 సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గున్నాల ప్రభాకర్, మీర్ సాజియా, ఉపేందర్, అప్పాజీ, వాణి, ఇస్మాయిల్, యాకూబ్ పాషా, రాఘవరెడ్డి, మీర్ హిర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి ఏఈవోగా శశికాంత్

నవతెలంగాణ-నల్లబెల్లి

నల్లబెల్లి మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిగా ఎం శశికాంత్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన వ్యవసాయ అధికారి రజిత ప్రభుత్వ శిక్షణలో భాగంగా పురుగుల మందుల టెస్టింగ్ ల్యాబ్‌కు సంబంధిత ఉన్నతాధికారులు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిగా శశికాంత్ నియమితులయ్యారు. రుణమాఫీ కానీ వారందరూ తనను సంప్రదించి సంబంధించిన పత్రాల ఆధారాలను చూపించి నమోదు చేసుకోవాలని మండల రైతులను కోరారు.

బేస్ బాల్ పోటీలకు ఎలుకుర్తి విద్యార్థులు

నవతెలంగాణ-గీసుగొండ

ఈ నెల 10న వరంగల్ ఓ సిటీలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎలుకుర్తి ఉన్నత ప్రభుత్వ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థినులు ఏం సాత్విక, జే శ్రీజ ఎంపికయ్యారు. ఈ నెల14,15,16 తేదీల్లో నిర్మల్‌లో జరిగే 5వ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్గొనున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ చంద్ర, పీఈటీ బోయిన కిషన్ తెలిపారు.

గణపతి మండపాలకు 'నర్సయ్య' ఆర్థికసాయం

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని మైలారం గ్రామంలో వాడవాడలో ఏర్పాటు చేసిన గణనాథులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఉల్లంగుల నర్సయ్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి మండపాల కమిటీలకు సుమారు లక్షాపదివేల రూపాయలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్య



మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక చింతనతో గణపతులను ప్రతిష్టాపించి నవరాత్రులు పూజలు చేయడం అభినందనీయం అన్నారు. మత సామరస్యానికి ప్రతీక అయినా గణపతి ఉత్సవాన్ని మైలారం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. మైలారం గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మైలారం గ్రామానికి మరింత సేవ చేయడానికి ముందుకు వస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్‌రెడ్డి, చిర్ర శ్రీధర్, బొమ్మినేని గౌతమ్, రవి, టెంట్ భిక్షపతి, కొల అనిల్, బాదావత్ ఈశ్వర్ పాల్గొన్నారు.

ఘనంగా గటిక నర్సయ్య వర్ధంతి సభ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కమ్యూనిస్టు పార్టీ నాయకులు గటిక నర్సయ్య వర్ధంతి సభను ఏర్పాటు చేసి నర్సయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సయ్య పార్టీకి పలు సేవలు అందించారని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో హిత కారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య,కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రమేష్, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, వరంగల్ జిల్లా ఏ ఐ టి యు సి అధ్యక్షుడు కంధిక చెన్నకేశవులు, కవిత, విక్టోరియా, గోవర్ధచారి, పర్వతం ఎల్లస్వామి, నాగెల్లి ఉప్పలయ్య, గటిక స్వామి, ఐలయ్య స్థానిక ప్రజలు పలువురు పాల్గొన్నారు.

కుల సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

దీక్షకుంట్లలో కమ్యూనిటీ భవనానికి భూమి పూజ

నవతెలంగాణ-నెక్కొండ

కుల సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుల సంఘాల కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని దీక్షకుంటలో మాల కులస్తులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రూ.ఐదు లక్షల సీడీఎఫ్ నిధుల నుంచి కమ్యూనిటీ భవన మంజూరు చేయగ శుక్రవారం భవనానికి పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్‌రెడ్డి, రావుల మహిపాల్‌రెడ్డి, మెరుగు కుమార్‌స్వామి, పులి నవీన్, రాంబాబు, కిరణ్, బిక్షపతి, జమండ్ల రంజిత్, కారు కరుణాకర్, కారు పెద్ద నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రాయపర్తి

పీఆర్టీయూఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ ఆధ్వర్యంలో మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆవుల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా గాదె ప్రవీణ్‌రెడ్డిని ఎన్ను కున్నారు. అసోసియేట్ ప్రెసిడెంట్ నేతుల స్వామి, ఉపాధ్యక్షుడిగా ప్రభాకర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా జాన్ మేరీ, మహిళ కార్యదర్శిగా ప్రమోదిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. కార్యక్రమంలో సామల పట్టాబి, మాజీ మండల అధ్యక్షుడు సమ్మారెడ్డి, కటకం రఘు, వెంకటేశ్వర్ రావు, మహేందర్ పాల్గొన్నారు.

గంపోనిగూడెంలో మహాన్నదానం

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని గుంపోని గూడెం వినాయక మండపం వద్ద ప్రముఖ కాంట్రాక్టర్ కోలగట్ల నరేష్‌రెడ్డి శుక్రవారం మహాన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి శ్రీనివాస్



రెడ్డి జ్ఞాపకార్థంగా గణేష్ నవరాత్రుల్లో భాగంగా పేద ప్రజలకు ఒక పూట ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో ఈ అన్నదాన కార్యక్రమం చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

కాశిబుగ్గ : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం 19వ డివిజన్‌లో శ్రీగణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు మహేందర్, అడ్వకేట్ పల్లకొండ హరికుమార్, కందికొండ కిరణ్ యూత్ సభ్యులు నెల్లుట్ల సాగర్, దేవర రాజు, సురేందర్, గౌతమ్, సాయి, రాజు, కాంటెస్ట్ కార్పోరేటర్ అభ్యర్థి పల్లకొండ రాధిక, రజిత, సంధ్య, కవి పాల్గొన్నారు. 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పిట్ట నగేష్, ల్యాగల బిక్షపతి, బొల్లం రవి, డాక్టర్ రాజేందర్, పల్లెపాటి రమేష్‌రెడ్డి, అబ్బురబోయిన కుమార్ పాల్గొన్నారు. మణికంఠ కాలనీలో బయ్యు అశోక్-స్వప్న దంపతులు హాజరై పూజలు నిర్వహించి 216 కేజీల లడ్డును మణికంఠ కాలనీ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, నాయకులు గుండేటి నరేందర్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీజేపీ సభ్యత్వం తీసుకొని మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో మండల సభ్యత్వ ప్రముఖ్ కుమ్మరి కుంట సదానందం ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

డిప్యూటీ డీఎంహెచ్ఓ గోపాల్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ గోపాల్‌రావు తెలిపారు. మండలంలోని చింతనెక్కొండ విజ్ఞాన భారతి విద్యాలయంలో శుక్రవారం 'సీజనల్ వ్యాధులు-జాగ్రత్తలు' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ గోపాల్‌రావు హాజరై వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్‌గా వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చింత నెక్కొండ ఆరోగ్య ఉపకేంద్రం మెడికల్ ఆఫీసర్ నవ్య క్రిష్ణ, ఏఎన్ఎం రజిత, ఆశా వర్కర్లు, పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్ హేయమైన చర్య

నవతెలంగాణ-నల్లబెల్లి

భారత రాష్ట్ర సమితి పార్టీ చలో హైదరాబాద్ పిలుపునివ్వడంతో మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని నల్లబెల్లి మాజీ సర్పంచ్ నానబోయిన రాజారం అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరారు. అరెస్టయిన వారిలో నానేబోయిన రాజారాం, గుమ్మడి వేణు, తంగెళ వేణు, పాండవుల రాంబాబు, పెద్ద బోయిన రాజన్న, గోనెల నరహరి, బుస సదయ్య ఇతర నాయకులను స్థానిక ఎస్సై ప్రశాంత్ బాబు, పోలీస్ సిబ్బంది ముందస్తు అరెస్టు చేశారు.

గీసుగొండ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు చలో హైదరాబాద్ కార్యక్రమం పిలుపు నివ్వడంతో గీసుగొండ ఎస్‌హెచ్ఓ బాబులాల్ మండల బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో గీసుగొండ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్, కోట ప్రమోద్, ప్రసన్నకుమార్, అజయ్, బాలు ఉన్నారు.

సంగెం : ప్రజా పాలన ముసుగులో



ముఖ్యమంత్రి రేవంత్ నియంత పాలన చేస్తున్నారని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన వారిని వదిలిపెట్టి అతని మీదనే అక్రమ కేసు పెట్టడం, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుపై, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై పోలీసులు అవలంబిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి అన్నారు. అరెస్టయిన వారిలో పరకాల నియోజకవర్గ జాగతి అధ్యక్షుడు మునుకుంట్ల చంద్రశేఖర్, సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు,ఉప సర్పంచ్ కక్కెర్ల శరత్ బాబు,మండల నాయకులు మెట్టుపెల్లి కొమురయ్య కత్తి రమేష్, వేల్పుల ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తంరెడ్డి, ఎలుగూర్ రంగంపేట ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సుమన్ తదితరులు ఉన్నారు.

ఖానాపురం : బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఎస్.ఐ సిహెచ్ రఘుపతి ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని ఖండి స్తున్నట్టు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు తెలిపారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మైనార్టీ మండల అధ్యక్షులు అజహర్, నాయకులు బుస అశోక్, వడ్డే రాజశేఖర్, గంగాపురం రాజు, తరాల శ్రీనివాస్, మైనుద్దీన్, కోడి అశోక్, దేవులపల్లి యాలాద్రి, రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

పర్వతగిరి : పోలీసులు బీఆర్ఎస్ మండల నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. వీరిలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్, మండల బీఆర్ఎస్ నాయకులు చింతపట్ల సోమేశ్వరరావు, లూనావత్ పంతులు, యాకయ్య, వర్ధన్నపేటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామితో పాటు తదితర నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

నెక్కొండ : బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా పోలీసులు ఆ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని తెలిపారు. నెక్కొండ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, మాజీ వార్డు సభ్యులు తోట సాంబయ్య, బండారి రమేష్, బోనాల హరీష్, బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు బొడ్డుపెళ్ళి రాజు, సోషల్ మీడియా ఇంచార్జి మహ్మద్ ఖలీల్, యూత్ నాయకులు వడ్డూరి సంపత్, ఈదునూరి శ్రీనాథ్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

జేసీబీ యజమానులకు పోలీసుల సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి

ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రోడ్లపై విచ్చలవిడిగా వక్షాలు నేలపై పడ్డాయి. వాటిని తొలగించడానికి పోలీసులకు సహకరించిన జెసిబి ఓనర్లు, డ్రైవర్లకు శుక్రవారం తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అర్ధరాత్రి వర్షంలోలో కూడా ఏజెన్సీలో ఈ రోడ్డుపై చెట్టు పడ్డ



అర్ధగంట గంటలోపే పోలీసులు జెసిపి ఓనర్ల డ్రైవర్ల సహకారంతో తొలగించారు. వారి సేవలు అభినందనీయమని ఎస్సై కొనియాడారు. ప్రజాసేవ చేయడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెసిబి ఓనర్లు సాగర్, దండగల మల్లయ్య, సురేందర్, సుజన్‌రెడ్డి, శ్యామ్, వేగురి వేణుగోపాల్‌రెడ్డి, శివానంద్ ట్రీ కట్టర్ లు ఇరుప నగేష్, సురభాక ప్రసాద్, జెసిబి డ్రైవర్లు శేఖర్, రమేష్ ఆది రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీల మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామాల్లో అనారోగ్యస్తులకు ఆపద్బాంధవుడిలా నిలిచే ఆర్ఎంపి వైద్యుల మండల కమిటీని శుక్రవారం మండల కేంద్రంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఎండి నాయిమ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బండ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా దాసరి మహేందర్, ఉపాధ్యక్షులుగా దాసరి రమేష్, మన్నూరు హరీష్, కోశాధికారిగా ముద్రబోయిన శ్రీను, సహాయ కార్యదర్శిగా ఉల్లెంగుల యాకయ్య, ఎనగందుల సోమేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మటి శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన యాదగిరి మాట్లాడుతూ.. ఉన్నత చదువులు అభ్యసించి నిరుద్యోగం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రథమ చికిత్స అందిస్తూ ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రతి కుటుంబానికి ఒక ఆర్ఎంపి వైద్యుడు ఆరోగ్య సలహాదారుడిగా ఉంటూ వారి ఆరోగ్యాలను కాపాడుతున్నాడని కొనియాడారు. నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్క ఆర్ఎంపీ వైద్యుడికి కతజ్ఞతలు తెలుపుతూ అందరి కష్టంలో తోడుగా ఉంటా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల శ్యాంసుందర్, శ్రీనివాస్, కుమారస్వామి, సుధాకర్, చిరంజీవి, మహేందర్, రమేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కుంటుపడ్డ వైద్యరంగాన్ని కలెక్టర్ సంస్కరించాలి

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ డిమాండ్

నవతెలంగాణ-మంగపేట

మండలంలో కుంటుపడిన వైద్య సేవలను సంస్కరించడంలో జిల్లా కలెక్టర్ స్పందించి చొరవ చూపాలని ప్రముఖ సామాజిక సేవా సంస్థ జ్వాలా యూత్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ కోరాడు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. అనుమతులు లేని రక్త పరీక్ష కేంద్రాలతో పాటు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యాధికారులపై చర్యలు తీసుకోవడంలో జిల్లా కలెక్టర్ కఠినంగా వ్యవహరించాలని అన్నాడు. మంగపేట మండలం జిల్లా కేంద్రానికి దూరంగా ఉండడం వల్ల తమను ఎవరు ఏమీ చేయలేరనే దీమాతో మంగపేట మండలంలో పని చేసే వైద్యాధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వైద్యులపై చర్యలు తీసుకోవలసిన సంబంధిత జిల్లాస్థాయి ఉన్నతాధికారులు చోద్యం



చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రోడ్డు ప్రమాదాలు, పాయిజన్ కేసులు వచ్చిన సందర్భంలో మంగపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఫలితంగా ప్రవేటు డాక్టర్ లను ఆశ్రయించి ప్రజలు జేబులు ఖాళీ చేసుకుంటుంన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో సరైన వసతులు లేవని, సిబ్బంది ఉండరని ఒక్కరే వైద్యురాలు ఉన్నప్పటికీ ఆమె కూడా ఆసుపత్రికి వచ్చిన రోగులకు సరిగా అందుబాటులో ఉండదని పేషెంట్లకు ఎమర్జెన్సీ సమయంలో ఎవరి ఫోన్ లిఫ్ట్ చేయదని ఆరోపించారు. రోగులకు సేవ చేయని వైద్యుల అవసరం ఈ ప్రాంతంలో ఏముందని ప్రశ్నించాడు. చుంచుపల్లి ఆరోగ్య కేంద్రంలో సెల్ కౌంటర్ మరమ్మతుకు గురైందని, నెలలు గడుస్తున్నా మరమ్మతు చేయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చుంచుపల్లి, మంగపేటతో పాటు పలు గ్రామాలలో పది మందికి పైగా ప్రజలు జ్వరాలతో చనిపోయినా అధికారులు స్పందించట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో కుంటుపడిన వైద్య వ్యవస్థ బాగుపడాలంటే జిల్లా కలెక్టర్ చొరవచూపాల్సిందేనని డిమాండ్ చేశారు. వైద్య వ్యవస్థలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న పలు అవకతవకలపై మంగపేట వైద్యాధికారిణి నిర్లక్ష్యంపై జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి అప్పయ్యకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించాడు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు స్పందించి మంగపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు వైశాలిని విధుల నుంచి తొలగించి ప్రజలకు అందుబాటులో ఉండే సేవా దక్పథం కలిగిన ఇద్దరు వైద్యులను, సిబ్బంది నియమించాలని కోరారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పర్వతగిరి మండల కేంద్రంలోని కొత్తవాడలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రఘు మాట్లాడారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా వుంచుకోవాలని, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిచారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వంగ సాయి కష్ణ, ఎండీ సర్వర్, అశోక్ ముక్కెర హరీష్,మట్ట రాజ్‌కుమార్, కరోబార్ కర్ణాకర్,ఏఎన్ఎం హేమలత, ఆశ వర్కర్ ప్రశాంతి, అంగన్‌వాడీ టీచర్ అరుణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్లపై అవగాహన

నవతెలంగాణ-మంగపేట

విద్యుత్తు మీటర్లు లేని పేదలకు తక్కువ ధరలకే మీటర్లను అందిస్తున్నట్లు ఇంచార్జ్ ఏఈ కష్టారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు మోట్లగూడెం గ్రామాల ప్రజలతో విద్యుత్ అధికారులు విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఏఈ కష్టారావు మాట్లాడుతూ మీటర్లు ఉంటేనే ప్రజలకు గహజ్యోతి వర్తిస్తుందని తెలిపారు. ఐదు వందల వాట్ల లోపు విద్యుత్ వినియోగం కలిగిన వారికి 938 రూపాయలకే మీటర్లను అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్స్పెక్టర్ మధు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ఓటర్ లిస్ట్ ప్రదర్శన

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ కిషన్, తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటర్ లిస్ట్ ప్రదర్శన నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు 40గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఓటర్ లిస్ట్ ప్రదర్శించి నోటీస్ బోర్డులో ప్రజలకు అందుబాటులో పెట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ నెల 21వరకు ఆయా గ్రామ పంచాయతీల్లో ఓటర్ జాబితాల ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ఎవైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు.ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ ప్రకాష్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురణ చేశారు. మండలంలోని చింతనెక్కొండలో తహశీల్దారు టి.వెంకటస్వామి ఆధ్వర్యంలో ఓటరు జాబితాను విడుదల చేశారు. మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ ఓటర్ లిస్ట్ సంబంధించిన వార్డువైజు ఓటర్ లిస్ట్ ప్రచురణ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రఘు, మామిడి సరిత, వడ్లకొండ మాజీ ఎంపీటీసీ రేవతి,మాజీ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ వల్లందాస్, రంగయ్య సొసైటీ డైరెక్టర్ వి.రంగయ్య, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్, రవి జుట్టుకొండ, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు తగదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు లకవత్ నరసింహనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్ నుండి నరసింహ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేత ధోరణిని అవలంబిస్తుందని ప్రజాస్వామ్యంలో ఇది ఎంత మాత్రం సమంజసం కాదని అన్నారు. ఈ అరెస్టులను ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలని కోరుతున్నామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో పసర గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసాచరి, సూడి సతీష్‌రెడ్డి, ఊట్కూరు వెంకటరామయ్య కడారి తిరుపతి బండి నాగేశ్వరరావు కడారి సంతోష్ లు ఉన్నారు.

ఘనంగా పోషణ మాసం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నర్సాపూర్(పిఎ) గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు ఆకుకూరలు, పండ్లు గర్భవతులు, బాలింతలు, పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని దాని వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం చంద్రకళ, గర్భిణులు, తల్లులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడి టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

వామ్మో గుంత.. అందులో పడితే అంతే..!

నవతెలంగాణ-రాయపర్తి

పట్టపగలు ఆకాశంలో చుక్కలైనా కనిపిస్తాయేమో కానీ ఆర్అండ్‌బీ అధికారులు మచ్చుకైనా కనిపించరు. ఏండ్లు గడుస్తున్నా రహదారి పరిస్థితులను చూడడానికి ఒక్కసారైనా రాకపోవడం హేయమైన విషయం. మండలం గుండా వెళ్లే వరంగల్ ఖమ్మం జాతీయ (563) రహదారిపై మైలారం బస్టాండ్ వద్ద ప్రమాద స్థాయిలో గుంత ఏర్పడింది. దాంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతూ.. కొన్నిసార్లు గుంతను తప్పించపోయి వాహనాలు అదుపు తప్పుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారీకేడ్లు విరిగిపోవడంతో అదే ప్రమాద సూచికగా ప్రస్తుతానికి నిలుస్తుందని తెలిపారు. నిత్యం వందల వాహనాలతో రద్దీగా ఉండే జాతీయ రహదారిపై అధిక సంఖ్యలో ఏర్పడిన గుంతలను పూడ్చడానికి మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని వాహనదారులు, మండల ప్రజలు కోరుతున్నారు. గుంతల కారణంగా వాహనదారులు ఆచితూచి ప్రయాణించినప్పటికీ ప్రమాదాలు జరుగుతూనే



ఉన్నాయి. ఇప్పటికైనా రోడ్డు నిర్వాహణ అధికారులు అలసత్వం మత్తును వదిలించుకొని ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం మొరుమూరు పంచాయతీలో పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస ఆధ్వర్యంలో మొరుమూరు, అరుణాచలపురం గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. నిల్వఉన్న మురికి కాలవలో టిమోపాస్ మందు పిచికారీ చేసుకోవాలని, ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాత శిశు సంరక్షణ వైద్యాధికారి యోహిత, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, స్టాఫ్‌నర్స్ అనుష,హెల్త్ అసిస్టెంట్స్ శేఖర్, చిన్న వెంకటేశ్వర్లు, సత్యనాగవేణి, ఛాయదేవి, కన్యాకుమారి, రాజేశ్వరి పాల్గొన్నారు.

వినాశనకర విధానాల వల్లే రైతు ఆత్మహత్యలు

వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నవతెలంగాణ-వరంగల్

రైతుల వ్యవసాయం దివాలా తీసి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం పాలకుల వినాశనకర విధానాలేనని అఖిల భారత రైతు సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతాంగాన్ని రక్షించి దేశాన్ని కాపాడాలంటే తక్షణమే కనీస మద్దతు ధరల చట్టం రైతు రుణముక్తి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం రైతాంగ సమస్యలు పరిష్కరించాలని వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి నినాదాలు



చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు పంటలు పండించ డానికి అయ్యే ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగి పంటల దిగుబడి తగ్గి పండిన పంట ధర లేక తెచ్చిన అప్పులు కట్టలేక రైతాంగం సంక్షోభంలో కూరుకుపోయి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని కాపాడి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు తగిన సహకారం అందించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలను రూపకల్పన చేసి రైతులు వ్యవసా యం చేయలేని స్థితికి నెట్టివేస్తూ తమ పబ్బం గడుపు కుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం రైతాంగ సమస్యల డిమాండ్లతో కూడిన వినతిప త్రాన్ని కలెక్టర్ కి అందజేశారు.ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు గోనె కుమారస్వామి, ఏఐసీటీయూ రాష్ట్ర గౌరవాధ్యక్షు డు నర్ర ప్రతాప్, ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహ మ్మద్ ఇస్మాయిల్, నగర కార్యదర్శి సుంచు జగ దీశ్వర్, రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కేశెట్టి సదానందం జిల్లా నాయకులు ఐతం నాగేష్, అల్లి సాబ్, రవి, మల్లేష్, సారయ్య, సాంబయ్య, భారతి, మాలమ్మ పాల్గొన్నారు.

18న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-నర్సంపేట

భవన నిర్మాణ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్కే (భవన నిర్మాణ కార్మిక సంఘం) రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు భవన నిర్మాణ కార్మికులకు కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని బీఆర్ఎస్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి



పాలడుగుల రమేష్, జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ అన్ని కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని, 23న చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ఆందోళనకు భవనిర్మాణ కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు లక్ష్మీనారాయణ సీఐటీయు జిల్లా నాయకులు కందికొండ రాజు, ఏఐఎఫ్టీయూ జిల్లానాయకులు కుమార్, బీఆర్టీయు నాయకులు నేరెళ్ల బిక్షం, మహిళా రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రం (హబ్, స్పోక్‌మోడల్)ను శుక్రవారం కలెక్టర్ రిజ్వాన భాష షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్ నిర్వహణ, ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణ ప్రక్రియ, రోగులనమోదు వివరాలను, తదితర అంశాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల (జనగామ, ఘనపూర్ (స్టేషన్), పాలకుర్తి పరిధిలో ఉన్న ఆయా ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల నుంచి ప్రతి రోజూ దాదాపుగా 700 వైద్య నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన శాంపిల్స్ సేకరించి, ఈ టీ - డయాగ్నొస్టిక్ హబ్ కు అందజేస్తున్నట్లు వివరించారు. రోగుల నుంచి సేకరించిన ఈ శాంపిల్స్ తిరస్కరణకు గురి కాకుండా వంద శాతం ఫలితాలు ఇవ్వాలన్నారు. రక్త నమూనాలు సేకరించిన వ్యక్తి ఫోన్ నంబర్లను పక్కాగా రిజిస్టర్ చేయాలని, శాంపిల్స్ గల్లంతు కాకుండా పకడ్బందీగా వాటిపై నంబరింగ్ వేయాలని, సిబ్బందికి రోస్టర్ నంబర్లు కేటాయించాలని, బయో మెడికల్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా ఎప్పటికప్పుడు ల్యాబ్ లో పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ గోపాల్ రావు, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ మధుసూదన్, ప్యాథాలజిస్ట్ లు, బయో కెమిస్ట్ లు, తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న

నవతెలంగాణ-శాయంపేట

అన్నిదానాల కంటే అన్నదానం మహా గొప్పదానం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో శుక్రవారం గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బజరంగ యూత్, త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి

అఖిలభారత రైతు సమాఖ్య ఏ ఐ కే ఎఫ్ జాతీయ కమిటీ పిలుపు మేరకు హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ముందు ధర్నా చేసి డిఆర్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ కే ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధర నిర్ణయించి చట్టం చేయాలని, రుణం విముక్తి చట్టం తీసుకురావాలని ఎం ఎస్ పి సి 2 50 శాతం కొనుగోలు హామీ చట్టం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రెడ్డి హంస రెడ్డి ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు కుసం బుచ్చన్న జిల్లా కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి, నీల రవీందర్, మాస్ సావిత్రి, మంద భద్రయ్య, మొగిలి శ్రీనివాసరావు చీపురు ఓదయ్య రవీందర్, మటేడా మొగిలి, ఇసం రాజిరెడ్డి, కర్ర వెంకట్ రెడ్డి,కునూరు వెంకటేశ్వర్లు,సూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనంలో సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

గణేష్ నిమజ్జనంలో ప్రభుత్వ అధికారులందరు సమన్వయంతో పనిచేయాలని హసన్ పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్లో సోమవారం జరుగబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమం గురించి అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే చెరువుల వద్ద లైటింగ్, చెరువుల దగ్గర రోడ్లు గుంతలు లేకుండా చూడాలని చూచించారు. భక్తులకు ఇబ్బందికరమైన డీజే సౌండ్స్ ను పెట్టరాదని తెలిపారు. సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్సైలు దేవేందర్, రవి, సిద్దయ్య హసన్ పర్తి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఇజిఎస్ ఎంపీఓ విజయలక్ష్మి,ఇరిగేషన్ శాఖ అధికారులు, గ్రామ సెక్రటరీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట తహసిల్దార్ గా కల్వల సత్యనారాయణ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించగా, శుక్రవారం కొత్తగట్టు సింగారం కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షులు పెంబర్తి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు వినయ్, రవికుమార్, రమేష్, మొగిలి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు

మండలం వడ్డే గూడెంలో బొంత రాజు ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, గ్రామం మాజీ సర్పంచ్ కత్తి దేవేందర్ గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇల్లందు ఎలీషా, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇల్లెందుల సారయ్య, బొంత భాస్కర్, జిల్లా సూర్య సూరభిక్షపతి, ఇల్లందుల రాజేష్, కందిక రాజు తదితరులు పాల్గొన్నారు.

క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా అందజేసే రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి, ఎక్కువ ధరకు విక్రయించడానికి ఇంట్లో నిల్వ చేశారనే పక్క సమాచారం మేరకు దాడులు జరపగా ఐదు క్వింటాళ్ల బియ్యం లభ్యం కాగా, సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన బోయిని నాగరాజు ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసుకున్నాడు. పక్కా సమాచారం మేరకు శుక్రవారం అతని ఇంటిపై దాడులు చేయగా పోలీసుల రాకను గమనించి సదరు వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా, అతని పట్టుకొని నిల్వ ఉన్న బియ్యాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి సదరు నాగరాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

మాన్యపు భుజంగర్‌కు సన్మానం

నవతెలంగాణ-పాలకుర్తి

పోతన కళాపీఠం అధ్యక్షుడు, కవి, కళాకారుడు, బమ్మెర గ్రామానికి చెందిన మాన్యపు భుజందర్ ను తెలంగాణ సాహిత్య అకాడమీ సహకారంతో, తెలుగు భాష చైతన్య సమితి, కుసుమ ధర్మన్న పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో గల రవీంద్ర భారతిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భుజెంధర్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు 110 జన్మదిన వేడుకల సందర్భంగా తెలంగాణ అక్షర శిఖరం కాళోజీ అనే శీర్షికతో కవిత్వాన్ని కవితా గానం చేయడంతో అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. సన్మానానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు.

పింగిళిలో గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-నయీంనగర్

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ తెలుగు విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 28, 29 తేదీలలో నిర్వహించనున్న రెండు రోజుల తెలుగు జాతీయ సదస్సు కు సంబంధించిన గోడ పత్రికను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి.చంద్రమౌళి, తెలుగు విభాగాధిపతి ఎస్.మధు,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని , తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ లక్ష్మీ కాంతం, డాక్టర్ సునీత, రత్నమాల, వివిధ విభాగాల అధిపతులు ఆవిష్కరించారు. తెలుగు విభాగాధిపతి మధు మాట్లాడుతూ తెలుగులో స్త్రీల కథా సాహిత్య ధోరణులు అనే అంశంపై అక్టోబర్‌లో తెలుగు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నమనీ ఆచార్యులు,అధ్యాపకులు, సాహితీ వేత్తలు, సాహితీ విమర్శకులు, పరిశోధక విద్యార్థులు, సాహిత్యాభిమానులు, విద్యార్థులను ఈ జాతీయ సదస్సులో పాల్గొనాలని కోరారు. వివరాలకు చరవాణి 9885220626 లో సంప్రదించవచ్చని అన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

నవతెలంగాణ-శాయంపేట

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లుతుందని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ అన్నారు. పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట స్టేజి వద్ద శుక్రవారం రాత్రి ఎస్సై ప్రమోద్ కుమార్ వాహన తనిఖీలు చేపట్టారు.

యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దు

నవతెలంగాణ-హసన్‌పర్తి



యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు అన్నారు. శుక్రవారం మండలంలోని మహాత్మా జ్యోతిభాపూలే స్కూల్లో ఇన్స్పెక్టర్ చేరాలు ఆధ్వర్యంలో పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు దేవేందర్, రవి, సిద్దయ్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ్, మంత్రుల కమిటీ వద్దు : మాలమహానాడు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఉత్తమ్‌కుమార్ రెడ్డి మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేస్తోంది అని వర్గీకరణ అమలు కోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేయడాన్ని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తోంది అని గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షుడు అంకేశ్వరపు రామచంద్రావు అన్నారు. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటి వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని సమితి భావిస్తోంది అన్నారు. ఏకపక్షంగా ఉన్న మంత్రుల కమిటితో తెలంగాణ లో మాల, మాల ఉప కులాలకు ఏమాత్రం న్యాయం జరగదు అని ఒక్క మాల మంత్రి లేకుండా కమిటిని ఎలా నియస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగింది అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటితో మాలలకు అన్యాయం జరుగుతుందని కమిటీని రద్దు చేసి సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ వేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

పౌష్టికాహార లోపం పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్వైజర్ లతో ఎస్ఎస్ఎఫ్‌పీ కార్య నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లో టీచర్లు పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల్ని గుర్తించి ప్రతి 15 రోజులకోసారి సరైన పద్ధతిలో బరువులు, ఎత్తు కొలతలను తీసి ఆన్‌లైన్‌లో సరైన విధంగా నమోదు చేయాలని, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సూపర్వైజర్ ల పర్యవేక్షణలో తల్లిదండ్రులకు చిన్నారుల స్థితిని తెలియజేయాలన్నారు. అదేవిధంగా పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉన్న పిల్లల్ని ఎన్ఆర్సికి రిఫర్ చేయాలని, చిన్నారులు సాధారణ స్థితికి వచ్చేంత వరకు పర్యవేక్షణ చేయాలని, పౌష్టికాహారలోపం కొద్దిగా ఉన్న పిల్లలు అంగన్వాడీ సెంటర్లో బాలామతం ప్లస్ న్యూట్రిషన్ సంబంధించిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఈ క్రమంలో హెల్త్, మహిళా విభాగం సమన్వయంతో పనిచేయాలని, అలాగే ఆర్బీఎస్కే బందాలు ప్రతి నెల పిల్లల బరువులను చూస్తూ, పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలకు సరైన వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతి సెక్టార్ సమావేశంలో పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలపై ఆరా తీయాలని, వారి స్థితి వివరాల నివేదికనుఅందజేయాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో సీడీపీఓలు రమాదేవి, ఫ్లోరెన్స్ ఐసీడీఎస్ సూపర్వైజర్స్, హెల్త్ సూపర్వైజర్లు, జూడాలు, ఆన్లైన్ యాప్ ట్రైనర్ జిల్లా కో-ఆర్డినేటర్ మహేష్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, సోమయ్య, శ్రీకాంత్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

బిఎస్‌యు మండల అధ్యక్షుడిగా భరత్

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టుసింగారం గ్రామానికి చెందిన పెంబర్తి భరత్ ను బహుజన స్టూడెంటు యూనియన్ మండలాధ్యక్షుడుగా నియమించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పరకాల రాజుకుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రావణ్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులను, నిరుద్యోగులను విస్మరించిందని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఫీజుల నిర్ధారణకు నియంత్రణకు కమిటీని వేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్తీక్, సాయి, నాగరాజు, అరవింద్, ప్రసాద్ పాల్గొన్నారు.

16న మద్యం దుకాణాలు బంద్

నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 16న వినాయక చవితి నిమజ్జనాన్ని పురస్కరించుకొని 16 ఉదయం 6 గంటల నుండి, 17 ఉదయం 6 గంటల వరకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉత్తర్వుల మేరకు మండల పరిధిలోని మద్యం షాపులను బంద్ చేయనున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక నిమజ్జన దినోత్సవంను పురస్కరించుకొని టీఎస్ ఎక్సైజ్ ఆక్ట్ 1968, 135- సి, పీపుల్ యాక్ట్ 1951 మెమోరాండం ప్రకారం ఈనెల 16న డ్రైడే గా హనుమకొండ జిల్లా పరిధిలోని మద్యం దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ప్రకటించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-లింగాలఘణపురం

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం నిరసన కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా మండల్ ఎస్సై బండి శ్రావణ్ కుమార్ అరెస్ట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎదునూరు వీరన్న , కేమిడి యాదగిరి, గట్టగల్ల శ్రీహరి, బెజ్జం చంద్రయ్య, బోయిని శీను, ఎడ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తండాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

తండాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు లావుడియా అనిల్ చౌహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అనిల్ చౌహన్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో గిరిజన తండాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి వైద్య శిబిరాల ఏర్పాటు పై దష్టి పెట్టాలని కోరారు.

151 రకాల పదార్థాలతో గణపతికి ప్రసాదం

నవతెలంగాణ-కమలాపూర్



మండల కేంద్రంలో విశ్వభారతి ప్రైవేట్ పాఠశాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 151 రకాల పదార్థాలతో కూడిన ప్రసాదాలు విఘ్నేశ్వరుడికి సమర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఇంజపురి మధు బాబు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా పాఠశాలలో గణపతి స్వామి నీ పూజిస్తున్నట్లు తెలిపారు.స్వామి వారి కపా,కటాక్షలతో పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు,వారి తల్లిదండ్రులు మండల ప్రజలు సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణపతి స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరస్పాండెంట్ రాజుకుమార్, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో కొనసాగుతున్న డ్రై డే

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ప్రతి శుక్రవారం మండలాల్లో, గ్రామ పంచాయతీల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామ సమీపంలోని ఆర్టీసీ కాలనీ వద్ద నెల్లుట్ల పెద్ద చెరువులో వినాయక నిమజ్జనాలకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా శుక్రవారం సందర్శించి పరిశీలించారు నిమజ్జనం సందర్భంలో భక్తులకు అసౌకర్యాలకు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు మున్సిపల్ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు పోలీసు అధికారులు విద్యుత్ శాఖ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు వైద్య శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

సీతారాం ఏచూరి మృతి తీరనిలోటు



నవతెలంగాణ-బచ్చన్నపేట

సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి ఉద్యమ పార్టీలకు తీరనిలోటు అని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట అతిథిగృహంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభకు పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యులు బండకింది బాలనారాయణరావుల, రవీందర్‌రెడ్డి, మిన్నలపురం ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి, రామగళ్ళ అశోక్, బైరగోని బలరాములు, అన్నెబోయిన శ్రీనివాస్, తాడెం రాములు, అన్నబోయిన రాజు, గోలకొండ రాజు, బోదాసు సుధాకర్, పొన్నాల రాజవ్వ చుక్కం సులోచన, గోల్కొండ ఈదమ్మ, గంధమాల నవనీత, కర్ర మమత, నిర్మల, లక్ష్మి, రాణి, కవిత, శైలజ, అంజమ్మ, పోచమ్మ పాకాల కవిత, కొలుగూరి సులోచన, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటం అమరులకు నివాళి

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని కడివెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య, కామారెడ్డి గూడెం గ్రామంలో షేక్ బందగీ ల స్థూపాల వద్ద సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల సాయుధ పోరాట అమరులందరికి నివాళులర్పించి సెప్టెంబర్ 17 ను విద్రోహ దినంగా పాటించిలని పిలుపునిచ్చారు.మొదట కడివెండి గ్రామంలోని వీధులన్నింటా వందలాది మందితో ఊరేగింపు నిర్వహించి,బైక్ ర్యాలీగా కామారెడ్డి గూడెం షేక్ బందగీ స్థూపం వద్ద కు చేరి నివాళులర్పించి,తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల పోరాట స్ఫూర్తితో విప్లవోద్యమాన్ని నిర్మిస్తామని శపథం చేశారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ గద్దం సదానందం ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకిన పెల్లి వెంకటేశ్వర రావు,పాయం చిన్న చంద్రన్న, ఆవుల వెంకటేశ్వర్లు, పివై పుల్లయ్య సూర్యపేట జిల్లా కార్య దర్శి శివకుమార్, మహబూబాబాద్ జిల్లా రవి వరంగల్ చిర్రా సూరి, పిడిఎస్‌యు,మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పటేల్‌గూడెంను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-లింగాలఘణపురం

ఫ్రైడే డ్రైడే కార్యక్రమములో భాగంగా మండలంలోని పటేల్‌గూడెంను అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. గ్రామంలో పలు ప్రదేశాలు తిరిగి గ్రామ పరిశుభ్రతకై తీసుకోవలసిన చర్యలను సూచించారు. గ్రామంలోని పాఠశాలను, అంగన్వాడి సెంటర్, గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి.శ్రీధర్, ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి, ఎంపీవో రఘు రామకష్ణ, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ భాస్కర్, స్థానిక ప్రజలు పాల్గొనారు.

ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప

నవతెలంగాణ-పాలకుర్తి

ఓటర్ జాబితా ప్రదర్శన పై అభ్యంతరాలను తెలియపరచాలని జిల్లా పంచాయతీ అధికారిని నాగపురి స్వరూప ఓటర్లకు సూచించారు. ఓటర్ జాబితా ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయం లో జాబితాను ప్రదర్శించి పరిశీలించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామ పంచాయతీలలో ఓటర్ జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాగపురి స్వరూప మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ఓటర్ జాబితాపై అభ్యంతరాలను స్వీకరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, సూపరిండెంటెంట్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన నిరసన దీక్ష

నవతెలంగాణ-శాయంపేట

తనకు న్యాయం చేయాలని భర్త ఇంటి ముందు భార్య పావని చేపట్టిన నిరసన దీక్ష శుక్రవారం రెండో రోజు కొనసాగింది. గ్రామ పెద్ద మనుషులు కుమారస్వామి తో ఫోన్లో సంప్రదింపులు జరిపి సమస్యను కొలిక్కి తీసుకొని వచ్చి ఎట్టకేలకు సమస్యను మధ్యవర్తిత్వంతో సానుకూలంగా పరిష్కరించారు. దీంతో పావని, ఆమె కుటుంబ సభ్యులు నిరసన దీక్షను ఉపసంహరించారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్



నవతెలంగాణ-దామెర

బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపుని వ్వడంతో మండల బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు వారిలో పిఏసిఎస్ చైర్మన్ బొల్లు రాజు, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, గరిగే కష్ణమూర్తి, దాడి మల్లయ్య వేల్పుల ప్రసాద్ తదితర నాయకులను అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.

ఎల్కతుర్తి : మండలంలోని బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులను పోలీసు అరెస్ట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆనాటి ఎమర్జెన్సీ పాలన నడుస్తుందన్నారు. దాడులు చేసిన వారిని వదిలిపెట్టి, బాధిత పక్షాన్ని అరెస్టులు చేయడం, భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కడారి రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోడిశాల వినయ్ కుమార్,మండల యూత్ అధ్యక్షుడు కొమ్మిడి మైపాల్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు పైడిపల్లి కిరణ్, యాదవ్, చిట్టి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల బీఆర్ఎస్ నాయకులను హైదరాబాద్ వెళ్లకుండా శుక్రవారం స్థానిక పోలీసులు వారిని అరెస్టు చేశారు. పాడి కౌశిక్ రెడ్డి పిలుపుమేరకు మండలంలోని బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ వెళ్లకుండా వారిని స్థానిక పోలీసులు ముందస్తుగా శుక్రవారం ఉదయం అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు ఎండి అంకూష్, పాపాని రవీందర్, ఇర్సడ్ల కుమారస్వామి, మిరియాల శ్రీనివాస్, రేవూరి సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

శాయంపేట : సైబరాబాద్ కమిషనరేట్ ముట్టడికి హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు ఇవ్వడంతో శుక్రవారం తెల్లవారుజామున బిఆర్ఎస్ నాయకులను ఎస్సై సిహెచ్. ప్రమోద్ కుమార్ సిబ్బందితో అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.

స్వంత పూచికత్తుపై మధ్యాహ్నం విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో శాయంపేట, మైలారం గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు గాజె రాజేందర్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, నాయకులు ధైనంపల్లి కరణ్ బాబు, మారేపల్లి మోహన్, నూనె కిరణ్ ఉన్నారు.

దేవరుప్పుల : అక్రమ అరెస్టులకు వెనుకడుగు వేసేది లేదని నాడు స్వరాష్ట్రం కోసం నేడు ఆత్మగౌరవం కోసం ఎంతటి పోరుకైన సిద్ధమని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి అన్నారు. పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్ తరలి వెళ్తారని బిఆర్ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు గండిపెల్లి యాకయ్య, బానోత్ గేమా నాయక్, వర్రే మధు, జటోత్ ఆనంద్, బస్వ రమేష్, భూక్య మంజ్య, మంత్రునాయక్, శీల తిరుమలేష్, లాకావత్ బాపూజీ, వీరచారి, వంకుడొతు దేవ నాయక్, గుండె రమేష్, పందేరబోయిన మధు, మహమ్మద్ యాకుబ్ పాషా తదితరులు ఉన్నారు.

ప్రీస్టేయన్ కాలనీలో గణపయ్యకు ప్రత్యేక పూజ



నవతెలంగాణ-జనగామ

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రెస్టన్ (వినాయక నగర్) కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఘణంగా నిర్వహించారు. స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గణపతి నిత్యపూజా, లలితా సహస్ర నామ యుక్త కుంకుమార్చన నిర్వహించారు. తదుపరి మహిళలు పసుపుకుంకుమ లతో తాంబూలం వాయినాలు అందించుకున్నారు. అంతకుముందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పిల్లలు మహిళలు కోలాటం ఆటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, రాపోలు అమత, బాల్దే మమత, బత్తని శ్రావణి, వంగి మౌనిక, మంతపూరి సుశీల, యం.రాజేశ్వరీ, ఎండబట్ల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో జనగామ రోడ్ లో విఘ్నరాజా గణేశుని వద్ద, స్టేషన్ ఘన్పూర్ రోడ్ లో గజానన వినాయకుల వద్ద మండపాల్లో మహిళలు ఆయా కమిటీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు నిర్వహించా రు. తీరక్క పూలతో వినాయకులను అలంకరించారు. ఈ కార్యక్రమంలో విఘ్నరాజా ఉత్సాహ కమిటీ గౌరవాధ్యక్షులు కాటబత్తిని సోమేశ్వర్, అధ్యక్షులు సమ్మయ్య, గజాణన ఉత్సా కమిటీ అధ్యక్షులు తమ్మి రమేష్, బొమ్మగాని ప్రదీప్ గౌడ్, శ్రీపాద ఉప్పలాచారి, మారోజు ఉపేంద్ర చారి, ఇమ్మడి వీరన్న తో పటు పలువురు పాల్గొన్నారు


విధుల్లో చేరిన తహశీల్దార్ కేవీ రామాంజచారి

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట తహశీల్దార్‌గా కేవీ.రామాంజ చారి శుక్రవారం బాధ్యతల స్వీకరించారు. భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తూ పదోన్నతిపై నర్మెట్ట వచ్చానని తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని రామవరం మాజీ సర్పంచ్ దుంబల లక్ష్మణ్‌జి మృతి పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం దుంబాల లక్ష్మణ్ జి, ఏనుగుల గ్రామానికి చెందిన కీసర సుభాష్ మృతదేహాలపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సీఐ

నవతెలంగాణ-పాలకుర్తి

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ప్రగతి విద్యాలయంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి వినాయక నిమజ్జనాల కోసం మండలంలోని పలు గ్రామాల్లో చెరువులను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



చరిత్రను తిరగరాసే కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలి

తొర్రూరు నుండి కడివెండికి బైక్ ర్యాలీ..

సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి రవి

నవతెలంగాణ-తొర్రూరు

మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్థూపం వద్ద నివాళులర్పించటానికి సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ నుండి కడివెండికి బైక్ ర్యాలీని శుక్రవారం తొర్రూర్ బస్‌స్టాండ్ వద్ద ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీని ప్రారంభిస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ సంగ్ పరివారి, హిందుత్వ శక్తులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లిం ఘర్షణలుగా చిత్రీకరిస్తూ చరిత్రను తిరిగి రాసే కుట్రలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, ప్రజలకు వాస్తవాలను ప్రచారం చేయాలన్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ 13 నుంచి 18 వరకు తెలంగాణలోని వాడవాడలా విస్తృత ప్రచారాన్ని సాగించటానికి సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్థూపం వద్ద నివాళులర్పించి, కామారెడ్డిగూడెంలోని షేక్ బందగి స్థూపం వరకు బైక్ ర్యాలీని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకన్నపల్లి వెంకటేశ్వర్లు, పాయం చంద్రన్న, గద్దం సదానందం తదితరులు పాల్గొననున్నారు.


సెప్టెంబర్ 17న విగ్రహ దినంగా పాటించాలి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలు పంచుకున్నారని అలాంటి భూములు దొరలకు అప్పజెప్పిన సెప్టెంబర్ 17 విద్రోహ దినమేనని అన్నారు. సెప్టెంబర్ 17 విద్రోహ దినాన్ని పురస్కరించుకొని ప్రజలను చైతన్యవంతం చేయటానికి విస్తృత ప్రచారాన్ని చేయనున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు ములుకురి జగ్గన్న, తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, జిల్లా నాయకులు బీళ్లకంటి సూర్యం, డివిజన్ నాయకులు కె.రాజేశ్వర్‌రెడ్డి, ఉమ్మ గాని సత్యం, సిగ్గేమ్ యాకయ్య, ఈర్ల వెంకన్న, చింతా నవీన్, రమేష్, దేవేందర్, సంతోష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

సీపీఐ రాష్ట్ర కంట్రోల్ బోర్డు కమిషన్ సభ్యులు తమర విశ్వేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు



సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశానికి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ బోర్డు కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం భారతదేశ ప్రజానీకానికి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన నీలం సరోజన కుటుంబాన్ని సందర్శించి పరామర్శించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వరిపెల్లి పూర్ణచందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్‌లు తెలిపారు శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సలుగు బ్రహ్మయ్య, పులి శ్రీనివాస్, హెచ్. మల్లేష్, కొంపెల్లి శ్రీశైలం, బత్తిని మల్లయ్య, సంతోష్ నాయక్, సలుగు వెంకన్న, భూతరాజ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రక్త నమూనాలు సేకరించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

జ్వర పీడీకల నుండి రక్త నమూనాలు సేకరించి టీ హబ్‌కు పంపించి రక్త పరీక్షలు నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్‌లోని ఎన్ ఎన్‌జీవోస్‌కాలనీ యందు డ్రై డే మెడికల్ క్యాంపులను పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ యందు డ్రైడే కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ పాల్గొని కాలనీ వాసులతో మాట్లాడుతూ నీటి కుళాయిలను పంపు హౌస్ లను ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి బ్లీచింగ్‌తో శుభ్రపరచుకోవాలని ఎక్కువ రోజులు నీరు నిలువ ఉన్నచో దోమలు గుడ్లు పెట్టి లార్వాలు తయారవుతాయని మెడికల్ క్యాంపులో అందరికీ ఉచిత మందులు ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం అశ్విని ఆశాలు యశోద, రాధా కాలనీవాసులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు మాటేడు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు మాటేడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 14, 15 తేదీల్లో (శని, ఆదివారం) నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన బి. హారిక, జి.సుస్మితలు ఎంపికయ్యారు. తాజాగా హన్మకొండలో నిర్వహించిన జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ అందించిన పీఈటీ జి. సునీతను హెచ్‌ఎం కె. ప్రభాకర్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా పేరు తెచ్చుకోవాలని హెచ్‌ఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ప్రేమలత, సంజయ్ కుమార్, రాజు, శోభ, యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్



కురవి మండల కేంద్రంలోని నాసిరకంగా అవినీతిమయంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిన కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ మంజూరు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు కట్ల కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాస్తారోకో చేసి తహసీల్దార్ తాసిల్దార్ కార్యాలంఎదుట ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు గంధసిరి జ్యోతిబసు, వెంకన్న, వీరభద్రం, జమాల్, వీరయ్య, పద్మ, నరసయ్య, సరిత, వినోద, పాల్గొన్నారు...

సీతారాం ఏచూరి మరణం ఉద్యమాలకు తీరని లోటు



ఏచూరికి విప్లవ జోహార్లు

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-తొర్రూరు

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, అరుణ తార కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎ్ఎ అన్నారు. శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ తొర్రూరు డివిజన్ స్థాయిలో నాగమల్లయ్య అధ్యక్షతన ఏచూరి సంతాప సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ మార్క్సిస్టు యోధుడు, సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దిగ్భ్రాంతికరమన్నారు. అభ్యుదయ ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని నివాళులర్పించారు. గురువారం మధ్యాహ్నం మరణించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి తో విద్యారంగానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగమల్లయ్య సీనియర్ నాయకులు నారాయణ, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ ఉడుగుల వెంకటేశ్వర్లు, దంతాలపల్లి మండల అధ్యక్షులు కొండ యాకయ్య ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన వంశీకృష్ణ, నెల్లికుదురు మండల అధ్యక్షులు ఓరుగంటి చైతన్య, నాయకులు గుండాల రంజిత్ కుమార్, ధర్మారపు యాకూబ్, కొమ్మనబోయిన లింగరాజు, కొమ్మనబోయిన వెంకన్న, రాయల్, గుర్రం శేఖర్, కోట జనార్ధన్, నాగుమీర, వెంకటేశ్వర్లు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ ఆధ్వర్యంలో..

సీపీఐ(ఎం) పార్టీ అఖిల భారత జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అకాల మృతి ప్రజాతంత్ర, ప్రజాస్వామ్య కమ్యూనిస్టు ఉద్యమాలతో పాటు భారత దేశానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి అన్నారు. శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని అమరవీరుల స్థూపం వద్ద కామ్రేడ్ సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను నిశితంగా పరిశీలన చేసి తగిన పరిష్కారాలు చూపేవారని, నేపాల్ కమ్యూనిస్టు ఉద్యమం కూడా తన సలహాలను, సూచనలు తీసుకున్నదని ఆయన గుర్తు చేశారు. నిప్పు లాంటిమనిషి, కమ్యూనిస్టు యోధుడు మరణం భారతీయ జనావళికి చాలా బాధాకరమన్నారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, సీపీఐ పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, నాయకులు మహేందర్, సూరి, రజిని పాల్గొన్నారు.

హిందీ భాషను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి..

ఉన్నత పాఠశాల లో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం

నవతెలంగాణ-మరిపెడ

హిందీ భాష పై మక్కువ పెంచుకొని ప్రతి ఒక్కరూ హిందీలో మాట్లాడే విధంగా తయారు కావాలని విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం అనంతరావు అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతర రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హిందీ అధికార భాషగా ఉందని, దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎక్కడికి వెళ్లినా హిందీలో మాట్లాడితేనే కానివిషయాలు అర్థం కావని చెప్పారు. 1949లో మొదటిసారిగా హిందీని అధికార భాషగా చేయడం జరిగిందని, అప్పటినుండి ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 14న జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటున్నామని వివరించారు. కాబట్టి హిందీ ఉపాధ్యాయులు చెప్పే విషయాన్ని అందరూ జాగ్రత్తగా విని, హిందీ నేర్చుకోవాలని, అందువల్ల దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా కూడా మనకు ఇబ్బందులు ఉండవన్నారు. ఈసందర్భంగా హిందీ ఉపాధ్యాయులు సురేష్, అనితల ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు: వ్యాసరచన, పద్య పఠనం, చిత్రలేఖనం, కవితలు, కవి పరిచయాలు, ఉపన్యాసాలు, పాటలు, నత్యాలు తదితర పోటీలు నిర్వహించి విజేతలకు, పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



చివరగా హిందీ ఉపాధ్యాయులను పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, శౌరి, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదాబేగం, బాబురావు, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, పద్మ విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణ పై విధ్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-బయ్యారం:

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నామాలపాడు ఈఎంఆర్ఎస్ స్కూల్ లోని ఏడవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ, మట్టి పరీక్ష గురించి వాటి ప్రాముఖ్యత గురించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, కెవికె సైంటిస్ట్ క్రాంతికుమార్, మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీనాయక్ అవగాహన కల్పించి, చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో డిఏఓ విజయనిర్మల మాట్లాడుతూ విద్యార్థులందరూ రైతుబిడ్డలే కాబట్టి విద్యార్థులకు ఈవిషయం మీద చైతన్య పరిస్తే వారు తమకు తాము ఇంట్లో తమ తల్లిదండ్రులను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కెవికె మల్యాల సైంటిస్ట్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తమ పొలంలో జిగ్జాగ్ పద్ధతిలో ఆఫ్ కిలో మట్టి వచ్చేవరకు మట్టి నమూనాలు సేకరించి మల్యాల ల్యాబ్ కు పంపించాలని తెలియజేశారు. మట్టి పరీక్ష చేయించుకోవడం వలన మట్టిలో ఎంత శాతంలో పోషకాలు లభ్యమవుతున్నాయి, ఎంత మోతాదులో ఎరువులు వేయాలో, ఎరువుల సూచిక ఉంటది కాబట్టి దీని ద్వారా కూడా ఖర్చులు తగ్గించవచ్చుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన వ్యక్తికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తాళ్లఊకల్ గ్రామానికి చెందిన జటంగి సౌనయ్యకు ఇటీవల పాము కాటు గురయ్యాడు. కాగా శుక్రవారం బాధితునికి అదే గ్రామానికి చెందిన తాళ్లఊకల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 131 మంది కలిసి రూ .1,13,300 ఆర్థిక సాయం సౌనయ్యకు అందజేశారు. ఈకార్యక్రమంలో దాతలు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొంపెల్లి శ్రీధర్‌రెడ్డి, మచ్చ మురళి, కొండపల్లి వెంకన్న, కొండపల్లి లింగన్న, కలంచర్ల తిరుపతయ్య సూర రమేష్, ఇరుగు రవి, తప్పెట్ల ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపంలో మహా అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని రామాలయం ఆలయ ప్రాంగణంలో కొలువు దీరిన గణేష్ మండపంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో కొలువు దీరిన గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు, కుంకుమ పూజలు నిర్వహించారు.

పాఠశాల ఆవరణలో మోరం పోయించిన ఏర్పుల కూమార్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణమంతా బురదమయమై విద్యార్థులకు నడవడానికి ఇబ్బంది అవుతున్నందున సమస్యను తెలుసుకున్న ఏర్పుల కుమారస్వామి తనవంతు సాయంగా పాఠశాలకు డంపర్ ద్వారా మట్టిని పోయించడం జరిగింది. వారికి విద్యార్థుల తరపున స్కూల్ తరపున గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మంచాల యాకరాజ్యం, ఎర్రుబు యాకయ్య, సంకు శ్రీనివాస్‌రెడ్డి, బండారు వెంకన్న, రాజుబోయిన సాయి, ఉపేందర్, సారయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లంపేట విద్యార్థులకు చేయూత

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట వరద బాధిత విద్యార్థులకు సెన్సేషనల్ గ్రూప్ ఆఫ్ కంపనీ. వారు చేయూతనిచ్చారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను రివిజనల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, రవికుమార్‌లు పంపిణీ చేశారు. సుమారు 200 మంది విద్యార్థులకు 1200 నోటు బుక్స్‌ను పంపిణీ చేశారు. వారి సేవ ధృక్పథం పట్ల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులకు సేవ చేయడానికి ముందుకు రావడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, ఉపాధ్యాయులు నవీన్, వీరేందర్, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పోషక మాసం కార్యక్రమాలు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మరిమిట్ట గ్రామ శివారు దస్రుతండా అంగన్‌వాడీ సెంటర్, చిర్రకుంట గ్రామపంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకమాసం కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమాలలో గూడూర్ సూపర్‌వైజర్ కళావతి, అయోధ్యపురం సెక్టర్ సూపర్‌వైజర్ విజయ కుమార్, మంగమ్మ, పార్వతి, ఏకలక్ష్మి, మంగ, చిర్రకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు ముత్యం స్వరూపారాణి, పద్మ, స్వరూప ఆయాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కిషోర బాలికలు నిరంతరం పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల:



కిషోర బాలికలు నిరంతరం పాలు, కోడి గుడ్లు, ఆకుకూరలు తదితర పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడియస్ సూపర్ వైజర్ కె.సంపూర్ణ అన్నారు. సెప్టెంబరు నెల పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా స్థానిక ఎజి హెచ్ ఎస్ పాఠశాలలో శుక్రవారం కిషోర బాలికలకు రక్తహీనత గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ శరీరానికి అవసరమైన ఖనిజ లవణాలు, విటమిన్‌లు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వుపదార్థాలు, ఆహార పదార్థాలను సమపాళ్లలో తీసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పార్వతీ, టి.పద్మ, సుజాత, క్రిష్ణ కుమారి, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు ఉన్నారు.



30న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి: ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 30న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఐఎఫ్‌టీయూ నిర్వహించే మహాధర్నా ను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్లను మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పర్వత కోటేశ్వర్‌రావు, శ్రీధర్, జిల్లా కార్యదర్శి హలావత్ లింగన్న, రెండు ఐఎఫ్‌టీయూ సంఘాల జిల్లా నాయకులు ఎండీ.జబ్బర్ మాదంశెట్టి నాగేశ్వరావు లక్ష్మయ్య, రాములు పాల్గొన్నారు.

ట్రైబల్ చట్టాలను అమలు చేయాలి



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలో సెప్టెంబర్ 13 న" ఆదివాసీ హక్కుల దినోత్సవం రోజు కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి భారత రాజ్యాంగం లో ఆదివాసీ ల కోసం పొందు పర్చిన చట్టాలు, హక్కులు ఖచ్చితంగా అమలు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. " ప్రపంచ ఆదివాసీ హక్కుల దినోత్సవం"సెప్టెంబర్ 13 నీ ప్రకటించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, తుడుం దెబ్బ కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు పూనెం సందీప్, సువర్ణ పాక వెంకట రత్నం, గలిగి రమేష్, ఈసం నాగేశ్వార్‌రావు, నరేష్, సతీష్, రంజిత్, సుధీర్ ఆదివాసీ దొర పటేళ్ల సంఘం బిరబోయిన సమ్మయ్య, ఎట్టి సర్వయ, వెంకట్, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు వాసం వీర స్వామి, వేంపల్లి సమ్మయ్య, ఈసం సమ్మయ్య,ేంగా పాపారావు, పెనక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మరణం బాధాకరం

సీపీఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు



ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం తీవ్రతరమై ప్రజా పోరాటాల ఆవశ్యకత పెరుగుతున్న నేటి తరుణంలో ప్రజా సమస్యలపై అపారమైన అనుభవం ఉన్న కామ్రేడ్ సీతారాం ఏచూరి లాంటి కమ్యూనిస్టు దిగ్గజం చనిపోవడం బాధాకరమనీ సీపీఐ ఎంఎల్ (ప్రజాపందా) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల శుక్రవారం ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దేశ ప్రజానీకానికి, పీడిత ప్రజలకు, వామపక్ష పార్టీలకు ఆయన మరణం తీరని లోటన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా నేడు(శనివారం) ఉదయం 8 గంటల నుండి 10 గంటల మధ్య విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ టౌన్ ఏఈ నవ్య తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

గణేష్ మండపాలకు బియ్యం వితరణ

నవతెలంగాణ-గార్ల:



గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని మండల కేంద్రంలోని పుట్ట కోట బజార్‌లో బిజెపి మండల కార్యదర్శి గుగులోత్ దేవా-భారతీ దంపతులు అన్నదాన కార్యక్రమానికి శుక్రవారం క్వింటా బియ్యాన్ని వితరణ గా అందించారు. పట్టణం లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలకు 25 కేజీల చొప్పున బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు కోటేష్, స్థానిక పెద్దలు, మహిళలు, కమిటీ సభ్యులు ఉన్నారు.

విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో చదువుతున్నటువంటి దాదాపు 285 మంది విద్యార్థులకు స్థానిక శివం బుక్ స్టాల్ యజమాని సుగన్ సింగ్ టై, బెల్టులు బహుకరించారు. ఈ సందర్భంగా సుగన్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదువుతున్నటువంటి పేద విద్యార్థులకు టై, బెల్టులను బహుకరించడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని. ప్రభుత్వ బడిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ చొరువతో సుగన్ సింగ్ టై , బెల్టులు విద్యార్థులకు అందించడం చాలా సంతోషమని భవిష్యత్తులో ఇలాంటి దాతలు సహకారం ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో అవసరమని పేర్కొని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రాజు, జి.శ్రీనివాస్, నరసింహారెడ్డి, కుమారస్వామి, కృష్ణవేణి, కె.శ్రీనివాస్, సదయ్య, శ్రీవిద్య నాగయ్య, నిజాం మియా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు వెనకగండ్ల మురళి (42) శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. విజ్ఞాన్ టెక్నో హైస్కూల్లో ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెనకగండ్ల మురళి కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉండగా ఆరోగ్యం విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శుక్రవారం ఆస్పత్రికి తీసుకు వెళుతుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మురళి మృతి పట్ల పలువురు ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
జయశంకర్ భూపాలపల్లి
శనివారం | సెప్టెంబర్ 14, 2024 | www.navatelangana.com

మేడిగడ్డ బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత

ప్రవాహపు అంచనాను కొలుస్తున్న శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్ బ్యారేజీ వద్ద పూనెకు చెందిన శాస్త్రవేతలు డాక్టర్ సంపత్, నాగరాజు ప్రవాహపు అంచనా కొలతలు నిర్వహిస్తున్నారు. ఎన్డీఎస్ఏ ఆదేశాల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ , డీఈ ల పర్యవేక్షణలో బుధవారం శాస్త్రవేత్తలు పడవకు అకౌస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొపెల్లర్(ఏడీ సీపీ) పరికరాన్ని అమర్చి కొలతలు చేపట్టారు. బ్యారేజీకి ఎగువన ప్రవాహం అంచనా వేస్తున్నారు. శుక్రవారం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి భారీగా వరద రావడంతో 85 వేలు ఎత్తివేసి 6,50 వేల 570 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా కాళేశ్వరం గోదావరి వద్ద ఎ నీటి ప్రభావం పెరుగుతుంది. గోదావరి వద్ద పది అడుగులకు పోయిన నీటి ప్రవాహం పెరుగుతుంది.



పాత ఇస్సిపేట లో వైద్య శిబిరం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పాత ఇస్సిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని నాగరాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఇద్దరూ జ్వర పీడితులను గుర్తించి, రక్త నమూనాలు తీసి ల్యాబ్ కు పంపించారు. . ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత ,ఆశాలు విజయ, ప్రియాంక, శ్రీలత,ప్రజలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ అభినయ్

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని మల్లారం, ఆన్ సాంపల్లి గ్రామాల్లోని అంగన్ వాడి కేంద్రాల్లో సిడిపిఓ, సూపర్‌వైజర్ ఆదేశాల మేరకు పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు గర్భిణీలు, బాలింతలు, మూడు నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు పద్మ, రుద్రమ దేవి, ప్రమీలలు పాల్గొన్నారు.

ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి

బీజేపీ నాయకులు చల్లా నారాయణరెడ్డి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాముత్తారం మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన యూత్ సభ్యులు గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు పలు గణపతి మండపాలలో స్వామి వారిని శుక్రవారం దర్శనం చేసుకొని, గణనాదుడి ఆశీర్వాదం తీసుకొని, నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో ఉండాలని బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పూర్ణచందర్ యూత్ సభ్యులు ఉన్నారు.

ప్రైమరీ విద్యపై అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండలంలోని ప్రాజెక్టు పరిధిలో గల సూరారం సెక్టర్ బ్రాహ్మణపల్లి-1అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసాన్ని సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో ఆదేశాల మేరకు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ పోషన్ భీ పడాయికార్యక్రమంలో భాగంగా ప్రైమరీ విద్యపై చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌రమాదేవి పాఠశాల టీచర్ నరేష్, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మి, తల్లులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం సూరారంసబ్‌స్టేషన్ల పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్తు ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో కష్టపడి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు సరైన టాయిలెట్లు లేవని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఎమ్మెల్యే కళాశాలలో నెలకొన్న అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కళాశాల ప్రిన్సిపాల్‌ను కోరారు. అనంతరం ఎమ్మెల్యేకు కళాశాల సిబ్బంది విద్యార్థులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భూక్య నాయక్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తోట రంజిత్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ..

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువులో వినాయకుని నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు. తాహసిల్దార్ సత్యనారాయణస్వామి.తో కలిసి పరిశీలించారు. బుర్ర కాయలగూడెం సమీపం నుండి నిమజ్జనం చేసుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. క్యూ లైన్ ల ద్వారా గణపసముద్రం చెరువుకు తీసుకురావాలన్నారు. ఈప్రాంతంలో సింగరేణి రిస్కీటీం, జెన్కో నుండి భారీ క్రేన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈప్రాంతంలో వీధిలైట్లు కూడా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో చిట్యాల సిఐ డి.మల్లేష్, ఎస్సై రేఖ, అశోక్ జన్‌కో ఏడి లింగయ్య, పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా సదానందం ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



స్వర్ణ కారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన రామగిరి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లికి చెందిన కట్ట శంకరమూర్తిని ఏకగ్రీవంగా అనుకున్నట్లు జిల్లా స్వర్ణకారుల సంఘం కమిటీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామగిరి సదానందం మాట్లాడుతూ.. జిల్లాలో స్వర్ణకారుల అభివృద్ధికి తోడ్పడుతానని, స్వర్ణకార సంఘాన్ని జిల్లాలో మరింత అభివృద్ధి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా స్వర్ణకారుల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారునికి సన్మానం

నవతెలంగాణ-గణపురం

బాల్ బ్యాడ్మింటన్‌లో జిల్లా స్థాయికి ఎంపికైన కల్లూరు రాజ్ కుమార్‌ను సన్మానించారు. బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ వీరన్న సమక్షంలో కల్లూరు రాజ్ కుమార్ అండం-14 నాలుగోసారి వరంగల్ జిల్లా స్థాయికి ఎంపిక అయ్యాడు. ఆదివారం హైదరాబాద్ స్టేట్‌మెంట్ గేమ్స్ ఆడనున్నట్లు కోచ్ మామిడి శెట్టి రవీందర్ తెలిపాడు. దీంతో రాజకుమార్‌ను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఆయన రవాణా ఖర్చులకు మోటపోతుల చందర్ గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు.





గణపతి మండపాల్లో.. అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాలలో గణపతి మండపాల వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వాహకులు అన్నదాతలు నిర్వహించారు. మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో పాటు అన్నారం, కాళేశ్వరం, మద్దులపల్లి, సూరారం, అంబటిపల్లి, బొమ్మపూర్, ఎల్కేశ్వరం గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు అన్నదాతలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ.. బియ్యం అందజేత..

నవతెలంగాణ-మహదేవపూర్

మహదవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన కోయ పెంటక్క ఇటీవల అనారోగ్యంతో మరణించిగా వారి కుటుంబ సభ్యులను మహాదేవ్‌పూర్ ఎన్ఎస్‌యూఐ మండల ప్రెసిడెంట్ పుప్పిరెడ్డి రంజిత్ రెడ్డిశుక్రవారం పరామర్శించి బియ్యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో బొమ్మాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

